ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

పశ్చిమగోదావరి జిల్లా
ఆగస్టు 2025
12 పేజీలు
Advt.feature 1

నాలుగున్నర దశాబ్దాల ప్రజా పాత్రికేయం..

ప్రజాశక్తి సొంతం

ప్రజాశక్తి దినపత్రిక దాదాపు నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవ ఘట్టంలోకి ప్రవేశించింది. అక్షరాక్షర దీక్షగా.. ఆశయాలే రక్షగా.. నడచొచ్చిన దారులు, గడిచిపోయిన రోజులు.. ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు సాక్షాత్కరిస్తాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర పోరాటం, వామపక్ష ఉద్యమాలు అనే మూడు నేపథ్యాల్లో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది 83వ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండి ంచడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింప జేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, ఉప్పల లక్ష్మణరావు వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు వరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్ప డింది. నిజాం నవాబు క2ూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్రం, రాష్ట్రాల ఏర్పాటు, ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ల తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా

నాలుగున్నర దశాబ్దాల ప్రజా పాత్రికేయం..

ప్రజాశక్తి సొంతం

(మొదటి పేజీ నుంచి)

ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా, 1981 ఆగస్టు ఒకటో తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం ప్రధాన కార్యదర్శి ఇఎంఎస్.నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్లుంది. చాలామంది ఈ పత్రిక నడవటం కష్టమని అనేవారు. వారి సందేహాలను పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం సంపాదకులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు, పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒక దశలో నాలుగు పేజీలకే పరిమితమైన ప్రజాశక్తి ప్రజల సహకారంతోనే మళ్లీ పురోగమన మార్గం చేపట్టింది. క్రమేణా విస్తరించి 1994లో హైదరాబాదులో రెండో ఎడిషన్ ప్రారంభించింది. అప్పట్లో అదీ నడవదని, అవాస్తవికమని చాలా మంది జోస్యాలు, జాగ్రత్తలు చెప్పారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి ఎనిమిది ఎడిషన్లతో విస్తృతమైన యంత్రాంగంతో, రంగుల యంత్రాలతో ముందుకుపోవడం ఫలప్రదమైన ప్రయోగం. సమస్యలు లేవని కాదు, వనరుల కొరత లేదనీ కాదు. తీవ్రమైన కరోనా తాకిడితో సహా చాలా సంక్లిష్ట సమస్యలే ఎదురయ్యాయి. అంకితభావం గల సిబ్బంది రాజకీయ నైశిత్యం, ఉద్యమాల ఆలంబన, శ్రేయోభిలాషుల అండదండలు ఉంటే సంక్లిష్టమైన సవాళ్లను అధిగమించడం సాధ్యమేనని పత్రిక పురోగమనం నిరూపిస్తోంది.

మార్పులకు అన్వయించుకుంటూ..

సామాజిక మార్పులను, సాంకేతిక ప్రగతిని పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం ఉంది. రష్యన్ సోషలిజం ప్లస్ అమెరికన్ మేనేజ్‌మెంటు అని స్టాలిన్ అన్న మాటలు సుప్రసిద్ధం. సంస్కరణలు వాటికవే చెడ్డవి కావు. చెడ్డ సంస్కరణలే ప్రమాదకరమైనవి. సామాజిక మార్పులను, సాంకేతిక ప్రగతిని పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం ఉంది. ప్రజాశక్తి ఆ సూత్రాన్ని అన్వయించుకోవడం వల్లే ప్రగతిశీలవాదులకు వేదిక కాగలిగింది. తమ మౌలిక అభిప్రాయాలకు కట్టుబడి ఉంటూనే లోగోతో సహా అనేక మార్పులు చేసుకుంది.

ఈ నలభయ్యేళ్లలో మీడియా ముఖచిత్రం ఎంతగానో మారింది. ఆధిపత్య శక్తులకు అంగీకార సృష్టి నేటి ప్రపంచాధిపత్య వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో పెద్ద పాత్ర మీడియాది. అందుకే ప్రజానుకూల శక్తులు ప్రత్యామ్నాయ మీడియా కోసం గట్టి కృషి చేస్తున్నాయి. అమెరికా వంటి చోట్ల కూడా ప్రత్యామ్నాయ భావజాల కృషి ఉధృతమవుతోంది. తెలుగు మీడియా ముఖ్యుల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రగతిశీల భావాల ప్రేరణ లేనివారు చాలా తక్కువ. అయితే ఇప్పుడు భారతీయ మీడియాలో ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ, సోషల్ మీడియాలోనూ కార్పొరేట్ శాసనం ప్రబలిపోయింది. ఆంక్షల అంకుశాలు, నిరంకుశ పాలకుల శాసనాలు మీడియాను వెంటాడుతుంటే ఆ విలువలు వెలవెలబోతున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగునాట ప్రధాన పత్రికలు, ఛానళ్లు రెండు ప్రాంతీయ పాలక పార్టీల మధ్య విభజింపబడి వివాదాల్లో మునిగి తేలుతున్నాయి. దేశం నెత్తిన కూర్చున్న మోడీ అప్రజాస్వామిక పోకడలను బహిర్గతం చేయడం వీటి ఎజెండాలోనే ఉండదు. అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్యాన్ని ప్రతిఘటించడమూ ఉండదు. పెగాసస్, కాశ్మీర్, రైతాంగ ఆందోళన, యూరప్‌లో మితవాద విజృంభణ ఏదైనా సరే వీటికి అవసరం లేని పని. స్థానిక పాలక పార్టీల ప్రయోజనాలకూ, ఢిల్లీ పెద్దల దృక్పథానికి విరుద్ధమైన విశ్లేషణలూ, పరిశీలనలూ వీటిలో అసలు కనిపించవు. ఈ సోషల్ మీడియా యుగంలో ఇందుకు సంబంధించిన విస్తారమైన సమాచారం ప్రజాస్వామిక మేధావులు, పాత్రికేయులు, రచయితలు తవ్వితీస్తున్నా వీరికి అక్కర్లేదు. ఈ రాష్ట్రంలో తాము బలపర్చే పక్షాన్ని తలకెత్తుకోవడం, అవతలి పక్షంపై దాడి చేయడం, అవసరమైతే అందుకు అవాస్తవాలూ అతిశయోక్తులైనా ప్రధానంగా ప్రచారంలో పెట్టడం నిత్యకృత్యమైంది. ఒకరు అధికారంలో వుంటే మరోవైపు మీడియాపై దాడి చేయడం పరిపాటిగా మారింది. ఇతర వాణిజ్య పోకడలు, సంచలనాలు, సెలబ్రిటీ ముచ్చట్లు సరేసరి. ప్రజాశక్తి వీటికి అతీతంగా ప్రజల ప్రయోజనాలే పరమావధిగా 'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రస్థానం సాగిస్తోంది.







ప్రజలకు స్వచ్ఛమైన నీరందిస్తాం

కోలనపల్లి సర్పంచి కొనకంచి సూర్యనారాయణ

కోలనపల్లిలో ఓవర్ హెడ్ ట్యాంక్

సూర్యనారాయణ మూర్తి

ప్రజాశక్తి - కాళ్ల

కోలనపల్లి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.మూడు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆ గ్రామ సర్పంచి కొనకంచి సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామంలో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్ ఒకటి ఉండేదని, గ్రామ జనాభా పెరగడంతో రెండు పూటలా తాగునీటిని కుళాయిల ద్వారా అందించడం కష్టంగా మారిందని అన్నారు. కనుమూరు రఘురామకృష్ణరాజు నాడు ఎంపీగా ఉన్న సమయంలో ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన మంజూరు చేసిన జలజీవన్ మిషన్ నిధులు రూ.30 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించామన్నారు. మంచినీటి ట్యాంక్ నుంచి పెదగరువు వరకు ఎంపీ నిధులు రూ.19 లక్షలతో పైపులైన్ పనులు చేపట్టామన్నారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దళిత కాలనీలో ఎంపీ నిధులు రూ.11 లక్షలతో పైపులైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. కొత్త కాలనీలో ప్రజలందరికీ కొత్త పైపులైన్ వేసి తాగునీటిని అందిస్తున్నామన్నారు. సాలిపేట నుంచి సగర్లపేట వరకు ఎంపీ నిధులు రూ.25 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. మంచినీటి చెరువు గట్టు వెనుక రోడ్డులో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించామన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.45 లక్షలతో గ్రామ సచివాలయ భవనాన్ని నిర్మించామన్నారు. వాజ్‌పేయి జాతీయ ఆరోగ్య క్లినిక్‌ను ఎంపీ నిధులు రూ.28 లక్షలతో నిర్మించామన్నారు. రైతుభరోసా కేంద్రాన్ని రూ.32 లక్షలు ఎంపీ నిధులతో నిర్మించామన్నారు. పెదగరువు నుంచి కాలువ గట్టు వరకు ఎంపీ నిధులు రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించామన్నారు. పశువుల చెరువులో 20 అడుగుల లోతు తవ్వి ఆ మట్టిని పల్లపు ప్రాంతాలను పూడ్చేందుకు వినియోగించామన్నారు. కె లంక ఛానల్ నుంచి నీటిని తోడి తాగునీటి చెరువులోకి నింపుతున్నామన్నారు. పంట కాల్వలోకి ఆక్వా కలుషిత జలాలు వదలడంతో నీటిని ఫిల్టర్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం రక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో మైక్రో ఫిల్టర్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజును కోరామన్నారు. దీనిపై స్పందించిన ఆయన రూ.18 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు.

ఆదర్శ గ్రామం కోమటిగుంట

చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, సేద తీరడానికి ఏర్పాటు చేసిన షెడ్డు

ప్రజాశక్తి - కాళ్ల

తాగునీటి చెరువు వద్ద ఉన్న ఆక్రమణలు తొలగించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో కోమటిగుంట ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంది. సంపూర్ణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి గ్రామ సర్పంచి బోణం భాగ్యశ్రీ శివకుమార్ శ్రీకారం చుట్టారు. తాము పుట్టిన పల్లెకు పునర్జన్మ ఇవ్వాలని, తల్లిలాంటి గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే సంకల్పంతో పలు అభివృద్ధి పనులను చేపట్టారు. గ్రామ సర్పంచిగా ఎన్నికైన బోణం భాగ్యశ్రీ శివకుమార్ తన గ్రామాన్ని అభివద్ధి పథంలో నిలిపి ఆదర్శంగా నిలిచారు. ప్రత్యేక శ్రద్ధతో నీటి నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ తదితర వాటిని నిరంతరం పరిశీలించడం, సొంత నిధులతో గ్రామాభివృద్ధి చేయడంతో గ్రామం ప్రగతి బాటలో పయనిస్తోంది. అక్కడి చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తూ, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరుస్తూ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దారు.

ప్రజలకు రక్షిత నీరు పంపిణీ..

బోణం భాగ్యశ్రీ శివకుమార్, కోమటిగుంట సర్పంచి

కోమటిగుంట గ్రామంలో రోజుకు లక్ష లీటర్ల వాటర్‌ను అందించేందుకు కెనరా బ్యాంకు నిధులు రూ.5 లక్షలు, పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన మైక్రో ఫిల్టర్ ప్లాంట్‌ను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. చెరువు చుట్టూ వాలీబాల్, షటిల్ కోర్ట్, సొంత నిధులు రూ.5 లక్షలతో వాకింగ్ ట్రాక్, సేద తీరడానికి షెడ్డును ఏర్పాటు చేశాం. ఎంపీ నిధులు రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.

వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామ



కాళ్ల గ్రామాభివృద్ధికి అబ్బులు కృషి

ఉప సర్పంచి పన్నాసి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కాళ్ల

నిస్వార్థంతో సేవలందించిన ప్రజా ప్రతినిధులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారు. ఆ కోవకు చెందినవారే కాళ్ల ఉపసర్పంచి పన్నాసి వెంకటేశ్వరరావు (అబ్బులు). ఆయన గ్రామాభివృద్ధికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తున్నారు. కాళ్లలో పెదపాపాయి తాగునీటి చెరువు పూడుకుపోయింది. చెరువు ప్రక్షాళన పనులను రూ.12 లక్షలతో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రభుత్వం నుంచి రూ.ఆరు లక్షలు మంజూరైంది. మిగతా ఆరు లక్షల రూపాయలు ఉపసర్పంచి పన్నాసి వెంకటేశ్వరరావు అందజేశారు. అలాగే కాళ్లలో వైకుంఠధామం అభివృద్ధికి లక్ష రూపాయలు తన వంతుగా అందించారు. ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేస్తూ ఆయన ముందుకెళ్తున్నారు.

పక్కా డ్రెయినేజీ నిర్మాణానికి కృషి

ఉప సర్పంచి పన్నాసి వెంకటేశ్వరరావు, కాళ్ల

రాబోయే రోజుల్లో ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామ కృష్ణరాజు కృషితో కాళ్లకు పక్కా డ్రెయినేజీ నిర్మించి మురుగునీరు మురుగు కాలువలకు వెళ్లాలనేది నా సంకల్పం. సోమేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఉన్నాను.

నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి

విద్యుత్ శాఖ ఎఇ పి.రాంబాబు

ప్రజాశక్తి - కాళ్ల

అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగించే చర్యల నేపథ్యంలో ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టి నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ కాళ్ల ఎఇ పి.రాంబాబు చెప్పారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 2,300 ఆక్వా విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ సేవలు అందించేందుకు కాళ్ల, జక్కరం, పెదఅమిరం, ఎస్‌సి బోస్ కాలనీ గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల నుంచి రూ.3,85,96,385 విద్యుత్ బకాయిలు జమ కావాల్సి ఉందన్నారు. విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలను పట్టుకోవడం, వాటి వద్ద నిలబడటం వంటివి చేయకూడదన్నారు. తెగిన వైర్‌పై పడిన విద్యుత్ తీగలను పట్టుకోకూడదన్నారు. అలా చేస్తే విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆక్వా రైతులు చెరువు గట్లపై విద్యుత్ వైర్లు వేయవద్దని సూచించారు. వైర్లను చెరువు గట్టుపై నాలుగు అడుగుల ఎత్తులో స్తంభాలకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో గాలులకు ఎక్కడైనా తీగలు తెగిపడితే వాటిని పట్టుకోకుండా వెంటనే ఫోన్ ద్వారా తమ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. వెంటనే తమ సిబ్బంది వచ్చి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటారన్నారు. కోలనపల్లి గ్రామంలో రూ.నాలుగు కోట్లతో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఏలూరుపాడులో రెండు 100 కెవి, జువ్వలపాలెం, కాళ్లకూరు, పెదఅమిరం, బొండాడ గ్రామాల్లో ఒక్కొక్క 100 కెవిలు, మోడీలో 63 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. పలు గ్రామాల్లో లైన్‌మెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

విప్లవ పథంలో పయనించే వీరయోధులు, ప్రతి పరాజయం నుంచీ కొత్త శక్తిని కూడగట్టుకుంటారు. చరిత్ర ప్రవాహంలో ఎంతగా ఈదులాడితే, మనోధైర్యం అంతగా పెరుగుతుంది.

- కార్ల్ మార్క్స్

ప్రాతళ్లమెరకలో వికసిల్లిన ప్రగతి

ప్రాతళ్లమెరకలో ఒకే చోట ప్రభుత్వ భవనాల సముదాయం

ప్రజాశక్తి - కాళ్ల

ప్రాతళ్లమెరక రూపురేఖలు మారిపోవడం చూసి అంతా అబ్బురపడే పరిస్థితి. చుట్టూ పర్చుకున్న పచ్చదనం.. పరిశుభ్రత, ఎక్కడా లేనివిధంగా మౌలిక సదుపాయాలు ఈ గ్రామ సొంతం.

ప్రాతళమెరక గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్‌ను గ్రామానికి తీసుకొస్తానని ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు ప్రకటించడం విశేషం.

28 ఏళ్ల నుంచి గ్రామాభివృద్ధికి కృషి

జన్మభూమిని అభివృద్ధి చేయడంలో శివవర్మకు ఎవరూ సాటిరారు. సొంత నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు గ్రామానికి చెందిన వేగిరాజు శివవర్మ. చదివింది ఇంజినీరింగ్, చేసేది వ్యాపారం. జన్మభూమికి చేతనైన సాయం చేయడం అని భావించిన వేగిరాజు శివవర్మ తన సోదరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు చేసి 1996 నుంచి ప్రాతళ్లమెరక గ్రామాభివృద్ధికి 28 ఏళ్లుగా పాటుపడుతున్నారు. తాను పుట్టిన ఊరికి ఏదోకటి చేయాలనే లక్ష్యంతో ఆదాయంలో కొంత భాగాన్ని ఊరికి కేటాయిస్తున్నారు.

సచివాలయం వద్ద చెరువు అభివృద్ధి

సచివాలయం వద్ద ఉన్న మంచినీటి చెరువు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, పైపుల నిర్మాణ పనులు రూ.28 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టారు. విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజ శివవర్మ ఆర్థిక సహకారంతో అంతర్గత రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. గ్రామంలో రెండు వేల మీటర్ల పొడవునా సీసీ డ్రెయిన్ పనులు చేసేందుకు రూ.కోటి రూపాయల వ్యయం అంచనా వేశారు. విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజు శివవర్మ ఆర్థిక సహకారంతో ఆ పనులు చేపట్టారు.

సిమెంట్ రోడ్లతో కళకళ

గ్రామ సచివాలయం నుంచి పంట కాలువ వైపు వెళ్లే రోడ్డులో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.12.25 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు పూర్తయ్యాయి. దీంతో గ్రామం సిమెంట్ రోడ్లతో కళకళలాడుతోంది. చెత్త అంతా డంపింగ్ యార్డులోకి చేరడంతో వీధులన్నీ శుభ్రమయ్యాయి. రహదారులు అద్దంలా మెరుస్తున్నాయి. డ్రెయినేజీల్లోని మురుగునీరు నిల్వ లేకుండా ఉండటంతో సీజనల్ వ్యాధులు తగ్గాయి. శ్మశాన వాటికల ఏర్పాటుతో అంతిమ సంస్కారాల అవస్థలు తప్పాయి. ఊరి పొలిమేరల్లో ప్రకృతి వనాల ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

పురస్కారాలు

ప్రాతళ్లమెరక పంచాయతీకి ఆరోగ్యం, సామాజిక భద్రత విభాగాల్లో పురస్కారాలు దక్కాయి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ పంచాయతీ అవార్డుల్లో ప్రాతళ్లమెరక గ్రామాన్ని రెండు వరించాయి.

ఆరోగ్య ప్రాతళ్లమెరక

సుమారు 1300 మంది జనాభా ఉండే ప్రాతళ్లమెరకలో జనన మరణాలు, పౌష్టికాహారం, వైద్య సదుపాయం వంటి కీలక అంశాల ఆధారంగా ఈ అవార్డులు లభించాయి. గ్రామంలో ఓ మినీఅంగన్‌వాడీతో కలిపి రెండు అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించే విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో సచివాలయ భవనం, ఆర్‌బికెతోపాటు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ కూడా అన్ని మౌలిక వసతులతో ఏర్పాటైంది.

శివవర్మ ఆర్థిక ప్రోత్సాహం, ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధి

కంతేటి ఉష శ్రీనివాసరాజు, సర్పంచి, ప్రాతళ్లమెరక

గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో వేగిరాజు శివవర్మ ఆర్థిక ప్రోత్సాహం ఉంది. ప్రభుత్వ నిధులతోపాటు ఆయన ఆర్థిక సహకారం తోడవడంతో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడంతోపాటు డ్రెయినేజీ వ్యవస్థలో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తోంది.





వడ్డిగూడెం పాఠశాల అభివృద్ధికి జనార్ధన్ కృషి


ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన పాఠశాల

ప్రజాశక్తి - కాళ్ల

వడ్డిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వీరమల్లు జనార్ధన్ సుదీర్ఘకాలంగా పనిచేసి ఇటీవల బదిలీపై సత్యనారాయణపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వెళ్లారు. వీరమల్లు జనార్ధన్ వడ్డీగూడెం పాఠశాల అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా, అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేశారు. పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. పాఠశాల గోడలపై వివిధ పెయింటింగ్స్, పాఠశాల ఆవరణ కళకళలాడేలా మూడు రంగుల జెండా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.

వీరమల్లు జనార్ధన్



45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి - కాళ్ల

ప్రభుత్వ హైస్కూల్స్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు దాతల సహకారంతో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. మండలంలో పలు మోడల్ ప్రైమరీ, బేసిక్, ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి, విద్యాప్రగతి గురించి ప్రధానోపాధ్యాయుల మాటల్లోనే తెలుసుకుందాం.

కృత్యాంతార బోధన..★★★

డి.కనకదుర్గ, మాలవానితిప్ప మెయిన్ పాఠశాల హెచ్‌ఎం

కృత్యాంతార బోధనతో నాణ్యమైన విద్య అందుతుంది. తద్వారా గుణాత్మక ఫలితాలు సాధించవచ్చు. అంతిమంగా విద్యార్థులు సమున్నత లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారు. బోధనోపకరణాలను తయారుచేసి బోధిస్తున్నాం.

చదువులో రాణించాలి..★★★

కె.నిర్మలాదేవి, కోపల్లె హైస్కూల్ హెచ్‌ఎం

హైస్కూల్ విద్యార్థులు చదువులో రాణించాలి. ఇందుకు క్రమశిక్షణతో కూడిన అధ్యయన విధానం, సమయ నిర్వహణ, లక్ష్యాలను నిర్దేశించుకోవడం ముఖ్యమైనవి.

క్రమశిక్షణతో కూడిన అధ్యయనం చేయాలి..★★★

ఎస్ఎల్.శారదాదేవి, దొడ్డనపూడి హైస్కూల్ హెచ్‌ఎం

విద్యార్థులు ప్రతిరోజూ ఒక అధ్యయన షెడ్యూల్‌ను అనుసరించి దానిని కచ్చితంగా పాటించాలి. కష్టమైన విషయాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. అధ్యయనానికి, వినోదానికి, విశ్రాంతికి తగిన సమయాన్ని కేటాయించాలి.

ఆహ్లాదకరంగా పాఠశాల..★★★

పివి.సత్యనారాయణ, కలవపూడి హైస్కూల్ హెచ్‌ఎం

కలవపూడి హైస్కూల్ కార్పొరేట్ పాఠశాల తరహాలో అన్ని హంగులతో ఆహ్లాదకరంగా ఉంది. వేటుకూరి వెంకట సుబ్బరాజు కుమారుల ఆర్థిక సహకారం రూ.4 లక్షలతో హైస్కూల్ ముఖద్వారం నిర్మాణమైంది. జయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ అధినేత వేగిరాజు శివవర్మ రూ.12 లక్షల ఆర్థిక సహకారంతో భోజనశాల నిర్మాణం చూడచక్కగా ఉంది. నాడు-నేడు రెండో విడతలో రూ.1.74 లక్షలతో ఫర్నీచర్ సౌకర్యం కల్పించాం. ఐఎఫ్‌బి ప్యానల్స్ విద్యార్థులకు సౌకర్యంగా ఏర్పాటుచేశాం. మాజీ ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెదనరసింహారాజుల రూ.పది లక్షల ఆర్థిక సాయంతో సభావేదిక నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, దాతలు సహకరిస్తున్నారు.

విద్యాసామగ్రి అందించేలా కృషి..★★★

బివి.రామరాజు, పెదఅమిరం స్పెషల్ హెచ్‌ఎం

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించంతో పాటు పరిశుభ్రత పాటించేలా, పచ్చదనం ఉండేలా కృషి చేస్తున్నాం. దాతల సహకారంతో ప్రతి ఏడాది విద్యార్థులకు విద్యాసామగ్రి అందించేలా పని చేస్తున్నాం. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం.

విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన

సిహెచ్.కుమార్‌బాబ్జి, మోడీ మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం

ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల బోధన, పక్కా భవనం ఏర్పాటు, ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధనతో దినాదినాభివృద్ధి చెందుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నాం.

అర్థమయ్యేలా బోధన..★★★

బి.వెంకటేశ్వరరావు, వేంపాడు మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం

విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తున్నాం. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి అవసరమైన వారికి మరోకసారి వివరిస్తున్నాం.

అర్థమయ్యేలా బోధన..★★★

వి.రాంబాబు, బొండాడ మెయిన్ పాఠశాల హెచ్‌ఎం

విద్యార్థుల మనస్సులను హత్తుకునేలా బోధన చేస్తున్నాం. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి అవసరమైన వారికి మరోకసారి అర్థమయ్యేలా వివరిస్తున్నాం.

గణనీయమైన మార్పు..★★★

కె.వెంకట్రామన్, మేకలదిబ్బ పాఠశాల హెచ్‌ఎం

ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. విద్యార్థులు నిత్యం పాఠశాలకు వచ్చేలా బోధిస్తున్నాం. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నాం.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి..★★★

పి.గురుమూర్తి, కాళ్లకూరు హైస్కూల్ హెచ్‌ఎం

విద్యార్థులు ఏం సాధించాలనుకుంటున్నారో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. చిన్న చిన్న లక్ష్యాలతో ప్రారంభించి, క్రమంగా పెద్ద లక్ష్యాలను చేరుకోవడానికి ప్రయత్నించాలి. అర్థం కాని విషయాలపై ఉపాధ్యాయులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల సహాయం తీసుకోండి. పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు.

నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యం..★★★

వైవివిఎస్‌వి.ప్రసాద్, సీసలి మోడల్ స్కూల్ హెచ్‌ఎం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు దాతల సహకారంతో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాం. మా పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాలతో బోధన చేస్తున్నారు. నిరంతరం విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నాం.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలి..★★★

పి.ఆరోగ్యం, కాళ్ల మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలి. చదువుతోనే లక్ష్యాలు సాధ్యమవుతాయి. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి.

గుణాత్మక విద్యను అందించాలి..★★★

పిట్టా ప్రభుదాస్, వడ్డిగూడెం పాఠశాల హెచ్‌ఎం

కాన్వెంట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నాం. పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నాను.

చదవడం, రాయడం నైపుణ్యాలు

సిహెచ్.శివయ్య, జువ్వలపాలెం మెయిన్ పాఠశాల హెచ్‌ఎం

విద్యార్థుల్లో చదవడం, రాయడం నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాం.

నాణ్యమైన విద్య బోధనే లక్ష్యం★★★

పి.శ్రీనివాసరావు, జక్కరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు దాతల సహకారంతో పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాం. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాలతో బోధన చేస్తున్నాం.

సేంద్రియ పంట.. ఆరోగ్యం ఇంటింటా

ప్రజాశక్తి - కాళ్ల

ఎంవి.సూర్యనారాయణరాజు వనంలో వివిధ మొక్కలు


మంతెన వెంకట రవివర్మ

సేంద్రియ వ్యవసాయ పంటలతో ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి ఉపా ధ్యక్షులు మంతెన వెంకట రవివర్మ అన్నారు. ఏలూరు పాడులో ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉండే పండ్ల మొక్కలే కాకుండా ఇతర దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో లభ్యమయ్యే పండ్ల మొక్కలను కొనుగోలు చేసి పండిస్తున్నామన్నారు. ఐదెకరాల పొలంలో వివిధ రకాల పండ్ల మొక్కలను 2016లో స్వాతంత్ర సమర యోధులు మంతెన వెంకట సూర్యనారాయణరాజు నాటారు. ఆ మొక్కలు నేడు వృక్షాలుగా మారి ఫలాన్నిస్తున్నాయన్నారు. స్వాతంత్ర సమరయోధులు మంతెన వెంకట సూర్యనారాయణరాజు మృతి తరువాత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రకృతివనంలో ఆహార పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. పచ్చని వనం చుట్టూ ఫెన్సింగ్, సాగునీటి కోసం చెరువు, వివిధ రకాల పండ్లు, ఔషధ వరి, వేరుశెనగ ఆహార పంటలు, కూరగాయలు, ఆకుకూరలు పంటలు పండిస్తున్నామన్నారు. ఆవుపేడ, గోమూత్రం, వేపనూనె వంటి వాటి ద్వారా సేంద్రియ ఎరువులను వినియోగిస్తున్నామన్నారు.

40 రకాల మామిడి చెట్లు, హైబ్రిడ్ మామిడి చెట్లు, రావి ఉసిరి, జామ, సీతాఫలం వంటి చెట్లు దేశివాళీ పండ్ల మొక్కలతో పాటు విదేశీ పండ్ల రకాలైన డ్రాగన్ ఫ్రూట్, స్టార్ ఫ్రూట్ మొక్కలను సోషల్ ఫారెస్ట్‌లో పెంచుతున్నామన్నారు. డ్రాగన్ ఫ్రూట్, స్టార్ ఫ్రూట్ పండు అందరినీ ఆకర్షిస్తుంది. ఇతర దేశాల్లో పండే డ్రాగన్ ఫ్రూట్, కాన్ బెర్రీ అనేది మన ప్రాంతంలో పెరిగే వాక్కాయ మొక్క జాతికి చెందింది. స్టార్ ఫ్రూట్ ఐదు ఖండాల్లో ఎక్కువగా లభిస్తుంది. మహారాష్ట్ర నుంచి హైబ్రిడ్ సీతాఫలాలు, హర్యానా నుంచి కమలమ్మ, ఇండోనేషియాలో పండే స్టార్ ఫ్రూట్, మలేషియా నుంచి పింక్ కొబ్బరి మొక్కలను కొనుగోలు చేసి పెంచుతున్నామన్నారు. తమిళనాడు రాష్ట్రం నుంచి హైబ్రిడ్ జీడిమామిడి, భాస్కర పసంద మామిడి, థాయిలాండ్ జామి, వివిధ రకాల రేగి పండ్ల మొక్కలు, మూడు రకాల ఉసిరి మొక్కలు, కమరిక, దొండ ఉసిరి, కమలనిమ్మ, అంజూర పండ్ల చెట్లతోపాటు సపోటా చెట్లను పెంచుతున్నామన్నారు. చెట్లు ఉండేలా పొలంలో ఏర్పాటు చేయడంతో అనేక రకాల పక్షులు వచ్చి పురుగులను తింటూ పంటలకు మేలు చేస్తున్నాయన్నారు. ప్రస్తుత కాలంలో రేడియేషన్ ప్రభావంతో పిచ్చుకలు ఆవాసాన్ని కోల్పోతున్నాయన్నారు. ఈ తరుణంలో పిచ్చుకను కాపాడుకునే ఆలోచనలో తన వంతుగా పక్షుల ఆవాసాన్ని పార్కులో ఏర్పాటు చేసి అడవి కుందేలు, అడవి కోళ్లు మొదలుకొని వివిధ రకాల పక్షులకు ఆవాసంగా ఏర్పాటు చేశామన్నారు. మూడు రకాల ఉసిరి మొక్కలు, 21 రకాల పత్రిలు, 27 రకాల నక్షత్రం మొక్కలు, కమరిక, దొండ ఉసిరి, కమలనిమ్మ, అంజూర పండ్ల చెట్లతో పాటు సపోటా, 40 రకాల మామిడి చెట్లు, హైబ్రిడ్ మామిడి చెట్లను, రావి ఉసిరి, జామ వంటి చెట్లు, వేగిస, వెదురు, మోదుగ, శంఖంపువ్వు, విప్ప చెట్టు, మిరియాల పాదు, డ్రాగన్ ఫ్రూట్, స్టార్ ఫ్రూట్ నందన వనంలో మొక్కలు పెంచుతున్నామన్నారు.ఏలూరుపాడు లయన్స్ క్లబ్, మంతెన వెంకట సూర్యనారాయణరాజు-సుభద్రయమ్మ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో రూ.70 వేల విలువైన కంప్యూటర్, మోనిటర్ ప్రింటర్‌లను తహశీల్దార్ కార్యాలయానికి అందించామన్నారు. కలిదిండి మండలం నరసింహపురం గ్రామానికి 3 వేల లీటర్ల కొత్త మంచినీటి ట్యాంకర్‌ను అందించామన్నారు. మంతెన వెంకట సూర్య నారాయణరాజు, సుభద్రయ్య ఫౌండేషన్ తరపున రూ.లక్ష విరాళం చెక్కును ఎంఎల్‌ఎ రఘు రామకృష్ణ రాజుకు అందించామని తెలియజేశారు.

జన్మభూమిపై మమకారంతో.. రామరాజు దాతృత్వం

ప్రజాశక్తి - కాళ్ల

జన్మభూమిపై మమకారంతో గత నాలుగు సంవత్సరాల నుంచి కాళ్లకూరు గ్రామంలో రూ.కోటి 30 లక్షలతో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు ద్వారా పలు అభివృద్ధి, సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని దాట్ల శ్రీదేవి మెమోరియల్ ఛైర్మన్ డాక్టర్ దాట్ల వెంకటరామరాజు అన్నారు. కాళ్లకూరులో ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఒక్క విద్యారంగంలోనే కాకుండా ఆరోగ్య సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం ద్వారా పేదలకు వైద్యసేవలు అందుతున్నాయన్నారు. గ్రామంలో పేద కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు తన వంతుగా ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ దహన సంస్కారాలు, పేద కుటుంబంలో జరిగే వివాహానికి ఆర్థిక సహాయం రూ.5 వేలు అందిస్తున్నామన్నారు. వివిధ పండుగలకు అన్నదానం చేయడం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉచిత కంటి, దంత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంక్రాంతి పండుగకు 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. నాలుగు దహన గదుల షెడ్డులు, రెండు రేవులు, మూడు వైపులా ఇనుప వైరుతో పెన్సింగ్, ఆహ్లాదాన్ని ఇచ్చేలా మొక్కలను కూడా నాటారు. వాటన్నింటినీ ఏర్పాటు చేసేందుకు ట్రస్టు ద్వారా సుమారు రూ.30 లక్షలు చేపట్టామన్నారు. కాళ్లకూరు గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసి గత ఏడాది ఫిబ్రవరి నెల నుంచి నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. 1200 మంచినీటి క్యాన్లు ఉచితంగా అందించి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటికి నీటిని అందిస్తున్నారు. ప్రతి ఏటా మేరీమాత ఉత్సవాలు, వినాయక చవితి, సంక్రాంతి, శివరాత్రి పండుగలకు తమకు తోచిన రీతిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పార్వతి సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మొదటి సోమవారం ట్రస్టు ద్వారా వేలాది మందికి కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మలామాత పున్న నిర్మాణ మందిరాన్ని ట్రస్టు ద్వారా రూ.4.50 లక్షలతో నిర్మించిన దానిని డాక్టర్ దాట్ల వెంకట రామరాజు ప్రారంభించారు. దాట్ల రామకృష్ణంరాజు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మోక్షధామం, వెంకటేశ్వర-పద్మావతి మంచినీటి చెరువు అభివృద్ధి.. పలు రేవుల నిర్మాణ పనులను ట్రస్ట్ అధినేత దాట్ల వెంకట రామరాజు ఆధ్వర్యాన చేపట్టారు.

గ్రామ ప్రజలు విపత్కర సమయంలో కర్మకాండలు జరుపుకునేందుకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవన నిర్మాణానికి రూ.1,01,116 విరాళాన్ని అందించామన్నారు. గ్రామంలో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఎల్‌వి.ప్రసాద్ ఆకివీడు ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉండి ఎంఎల్‌ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు ప్రారంభించి 150 మంది ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 23 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామన్నారు. ఉచిత కంటి దంత మెగా వైద్య శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వేసవిలో మజ్జిగ తాగటం ఎంతో ఆరోగ్యమని కాళ్లకూరు గ్రామంలో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మే, జూన్ నెలలో మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తామని తెలియజేశారు.

600 ఏళ్లనాటి చరిత్ర.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సొంతం

ప్రజాశక్తి - కాళ్ల

ప్రముఖ దర్శనీయ స్థలాల్లో కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామంలో ఉన్న పురాతన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఒకటి. ఈ దేవాలయానికి సుమారు 600 ఏళ్ల పైబడి చరిత్ర ఉంది. అప్పట్లో స్వామి విగ్రహం భూమి పైన కింద భాగం భూమి లోపల ఉండడంవల్ల ఆ గ్రామానికి కాళ్లకూరు అనే పేరు వచ్చినట్లు పెద్దలు చెబుతుంటారు.

ఆలయ చరిత్ర

గ్రామంలో రక్షిత మంచినీటికి ఉపకరిస్తున్న పద్మావతి కోనేరు సమీపాన వెంకటేశ్వరస్వామి అవతరించడానికి సంబంధించి ఒక పురాణ గాథ ప్రచారంలో ఉంది. ప్రస్తుతం మొగల్తూరుగా పేరుగాంచిన కేతలిపురాన్ని నడుమ భాగం ముఖ్యపట్టణంగా ఒకప్పుడు కలిదిండి రంగరాజు పరిపాలించేవారు. ఒక రోజు రాత్రి తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు రంగరాజు కలలో కనిపించి తిరుమల రమ్మని ఆనతిస్తాడు. ఆ వెంటనే రంగరాజు తిరుమలకు ప్రయాణమై మార్గం మధ్యలో కాళ్లకూరు గ్రామానికి దగ్గరగా ఉన్న ఏలూరుపాడు గ్రామంలో విశ్రాంతి తీసుకుంటారు. అప్పుడు కాళ్లకూరులో వెలిసిన శ్రీ వెంకటేశ్వరునికి పూజలు చేస్తున్న తిరుమలాచార్యుడు ఆలయ పోషణకు విరాళం అందించాలని కోరగా రంగరాజు దాన్ని సున్నితంగా తిరస్కరిస్తాడు. అదే రోజు రాత్రి రంగరాజు నిద్ర లేచేసరికి అతని రెండు కళ్లు చూపును కోల్పోతాయి. తిరుమల వెళ్లి స్వామి వారిని వేడుకోగా ఒక కంటి చూపు వస్తుంది. కాళ్లకూరు వెంకటేశ్వర స్వామిని దర్శించిన తర్వాత రెండో కంటి చూపు వస్తుందని స్వామి రంగరాజుకు కలలో కనిపించి చెబుతాడు. ఆ ప్రకారం రంగరాజు కాళ్లకూరు స్వామివారిని దర్శించగా రెండో కంటి చూపు వస్తుంది. కాళ్లకూరు ఆలయ నిర్వహణకు 83 ఎకరాల భూమిని దానం చేసినట్లు చెబుతుంటారు. నేటికీ ఆ భూమి ఆలయ ఆధీనంలోనే ఉంది. ఆలయంలో ప్రతి నెలా ఆలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. వైశాఖ మాసంలో ఆలయంలో స్వామివారికి కళ్యాణోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. స్వామివారి దర్శనార్థం కాళ్లకూరు వచ్చేందుకు ఇటు భీమవరం నుంచి అటు విజయవాడ నుంచి బస్సు సౌకర్యం ఉంది.



అందమైన బాహ్య రూపం ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు. కానీ విప్లవం పట్ల నిబద్ధత గల ఆత్మ సౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.

- మావో

పిల్లల ఇష్టంతోనూ, వారి మేధస్సుతోనూ, వారిలో పెరుగుతున్న చైతన్యంతోనూ సంబంధం లేకుండా వారిపై ఒక ముందస్తు లక్ష్యాన్ని రుద్దే విధంగా పాఠశాలలు వుండకూడదు. పాఠశాలల్లో వారికి స్వేచ్ఛ వుండాలి. స్వేచ్ఛగా సృజన చేసే అవకాశం వుండాలి. అంతేగాని అవి బానిసత్వంతో కూడిన, యాంత్రికమైన ఖచ్చిత లక్ష్యాలు సాధించే విధంగా వుండకూడదు.

- ఆంటోనియో గ్రాంసీ,
ఇటాలియన్ మార్క్సిస్టు తత్వవేత్త.

నాడు విద్యార్థి.. నేడు హెచ్‌ఎం

వెంకట రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ఒకనాడు ఆ పాఠశాలలో విద్యార్థిని.. నేడు అదే పాఠశాలకు హెచ్‌ఎంగా పనిచేస్తున్నానని జక్కరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిన్నమరాజు వెంకట రామరాజు అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ జక్కరం గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 1974-77 విద్యా సంవత్సరాల మధ్య 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు విద్యనభ్యసించానన్నారు. చిన్ననాటి నుంచి చదువుపై ఉన్న మక్కువ.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అంచెలంచెలుగా ఎదిగి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేశానన్నారు. ఇప్పటి వరకు పలు పాఠశాలల్లో, పలు మండలాల్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇటీవల జక్కరం ఆయన చదువుకున్న పాఠశాలకు హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఉపాధ్యాయుడుగానే కాకుండా చదువుకున్న పాఠశాలకే హెచ్‌ఎంగా రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్‌లో మాట్లాడేలా ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా కృషిచేస్తానన్నారు. పాఠశాలను అన్ని విధాలా ప్రథమ స్థానంలో నిలబెడతానని తెలిపారు.

నాడు విద్యార్థిని.. నేడు ఉపాధ్యాయిని

ప్రజాశక్తి - కాళ్ల

గీత పరలక్ష్మి

ఒకనాడు ఆ పాఠశాలలో విద్యార్థిని.. నేడు అదే పాఠశాలకు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నానని జక్కరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భూపతి రాజు గీత పరలక్ష్మి అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ జక్కరం గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 1990-95 విద్యా సంవత్సరాల మధ్య 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యనభ్యసించానన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నానన్నారు. ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థికి క్రమశిక్షణగా, ఉన్నతమైన విద్యను అందిస్తూ వారిని మంచి స్థాయికి తీసుకురావడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.

ఆధ్యాత్మిక దీప్తి.. సేవా స్ఫూర్తి

ప్రముఖ ఆలయంగా సీసలి సాయిబాబా దేవస్థానం

కాళ్ల: జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో కాళ్ల మండలం సీసలి గ్రామంలోని సాయిబాబా ఆలయం ఒకటి. ఆధ్యాత్మిక దీప్తి.. సేవా స్ఫూర్తితో ఈ ఆలయం ముందుకు సాగుతోంది. ఈ ఏడాదితో 22 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. 2003లో మార్చి 20వ తేదీన తోరం త్రినాథ్‌బాబు, అనంతలక్ష్మి సత్యవతి దేవి బాబా మందిరానికి శంకుస్థాపన చేశారు. 2004 జనవరి రెండో తేదీన షిరిడీ సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. షిరిడీ సాయిబాబా ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయానికి రాను రాను యాత్రికుల తాకిడి పెరిగింది. దాతలు, యాత్రికుల ఆర్థిక సహకారంతో దినదినాభివృద్ధి చెందుతుంది. తోరం త్రినాథ్‌బాబు మరణానంతరం ట్రస్టీ చైర్‌పర్సన్‌గా తోరం అనంతలక్ష్మి సత్యవతిదేవి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరాలతో పాటు అన్న సమారాధన నిర్వహిస్తున్నారు. దాతలు, యాత్రికులు, ట్రస్టు సహకారంతో గో మందిరం, అన్నదాన మందిరం, కాళీ మర్దిని, సాయి విగ్రహాలు, సాయి నామ స్తోత్రం, దూరం త్రినాథ్ బాబు ఘాట్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి గురు పౌర్ణమి నాడు ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు రూ.మూడు వేల విలువైన స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని ట్రస్టీ అనంతలక్ష్మి సత్యవతిదేవి తెలిపారు.

ప్లాస్టిక్‌పై ఐక్య ఫౌండేషన్ అవిశ్రాంత పోరు

ప్రజాశక్తి - కాళ్ల

ప్లాస్టిక్ వ్యర్థాలతో చాలా వినాశనం జరుగుతుందని గుర్తుంచుకోవాలి. భావితరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందనేది గమనంలో పెట్టుకోవాలి. మనిషి ఆరోగ్యానికి తీవ్ర హానిచేసే ప్లాస్టిక్ వాడకంపై గత ఏప్రిల్ ఒకటో తేదీ ఉగాది నుంచి ఐక్య నేషనల్ ఫౌండేషన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవిశ్రాంత పోరాటం చేస్తోంది.

మనం వాడే క్యారీ బ్యాగులతోపాటు మన ఇంట్లోకి వచ్చే రకరకాల సింగల్ యూజ్ ప్లాస్టిక్స్, ఆయిల్ ప్యాకెట్, పాల ప్యాకెట్స్, ఇంట్లోకి సరుకులతోపాటు వచ్చే రకరకాల ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్ బాటిల్స్ బయట పడేయకుండా రీసైక్లింగ్‌కు వినియోగించాలనే లక్ష్యంతో 'ఫిల్ ది బాటిల్ విత్ ప్లాస్టిక్ వేస్ట్' అనే నినాదంతో అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారు. ఐక్య నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసాచారి మాస్టారు. ప్రతిరోజూ మార్నింగ్ వాక్‌లో ఎంతోమందికి కరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్లల్లో జరిగే పుట్టిన రోజు ఫంక్షన్లు, రకరకాల ఫంక్షన్లలో ఇచ్చే క్యారీ బ్యాగులు బదులుగా చేతి సంచులిస్తూ ఎందరికో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు సమ్మర్ టాస్క్‌గా ప్లాస్టిక్ వ్యర్థాలను బాటిల్లో నింపి పర్యావరణానికి హాని కలగని విధంగా ప్రోత్సహిస్తూ ఐదు బాటిల్స్ తెచ్చిన వారికి పార్టిసిపేషన్, పది బాటిల్స్ తెచ్చిన వారికి అప్రిసియేషన్, 15 బాటిల్స్ తెచ్చిన వారికి బెస్ట్ సర్టిఫికెట్, 20 బాటిల్స్ తెచ్చిన వారికి ఎక్సలెంట్ సర్టిఫికెట్, 25 బాటిల్స్ తెచ్చిన వారికి సుపీరియర్ ఎక్సలెంట్ సర్టిఫికెట్‌తోపాటు బహుమతులు అందజేస్తున్నారు. సామాజిక బాధ్యత కలిగిన అందరూ దీన్ని ప్రోత్సహించాలని, ప్రకృతి ప్రేమికులందరూ సహకరించాలని, ఈ కార్యక్రమాలను అన్ని పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థి దశనుంచి ప్రకృతి, పర్యావరణం పట్ల పిల్లలకు అవగాహన కలుగుతుందని చెబుతున్నారు. మొదట అంతగా సహకరించని విద్యార్థులు ప్రస్తుతం ఆయన చిత్తశుద్ధి చూసి సహకరిస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, సామాజిక బాధ్యత కలిగిన అందరూ సహకరించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో అందరూ కషి చేయాలని శ్రీనివాసాచారి కోరుతున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

గునుపూడి బివి.రాజు వీరమ్మ పార్క్ వాకర్స్



ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తున్న ఐక్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసాచారి

అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఐక్య నేషనల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం 'ఫిల్ ది బాటిల్ విత్ ప్లాస్టిక్ వేస్ట్' ప్రోగ్రాంలో కరాటే మాస్టర్ కరణం రాము స్టూడెంట్స్ పాల్గొని బహుమతులు సాధించారు. జనపరెడ్డి జస్వంత్ ప్రథమస్థానం, అనంతపల్లి బాల ద్వితీయ స్థానం, కొల్లా గుణగణేష్ మణికంఠ బహుమతులు సాధించారు.

ప్లాస్టిక్‌రహిత సమాజానికి కృషి

శ్రీనివాసాచారి, ఐక్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

ప్రతిచోటా చాలా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ప్లాస్టిక్ నియంత్రణకు చేస్తున్న ఈ ప్రయత్నంతో ఆ ప్రాంతంలో ప్లాస్టిక్ నిర్మూలనే కాదు విద్యార్థుల్లో అవగాహన కూడా కలుగుతోంది. రాబోయేతరంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని చూడాలనేది నా సంకల్పం.

ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తున్న వారిని సత్కరిస్తున్న ఐక్య ఫౌండేషన్ సభ్యులు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ఫౌండేషన్ M.P.P.S.(LE) వేంపాడు స్కూల్
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
♦ పిల్లలందరికీ తల్లికి వందనం అందజేత.
♦ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందిస్తున్నాము.
♦ ప్రత్యేక శ్రద్ధతో కిచెన్ గార్డెన్ నిర్వహణ.
♦ మన బడి-మన భవిష్యత్తు
♦ ప్రభుత్వం ద్వారా అన్ని మౌలిక సదుపాయాల కల్పన.
వంకా గణేష్
ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మోడల్ ప్రైమరి స్పెషల్ స్కూల్ సీసలి
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
ఆర్. రవికుమార్ - ప్రధానోపాధ్యాయులు
బి.ఆర్.ఎం.కె. స్వామి - ఉపాధ్యాయులు
ఎన్. విజయలక్ష్మి - ఉపాధ్యాయురాలు
ఎ. విజయలక్ష్మి - ఉపాధ్యాయురాలు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మోడల్ ప్రైమరి (స్పెషల్) స్కూల్ పెదఅమిరం
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
బి.వి. రామరాజు - ప్రధానోపాధ్యాయులు
జి. సునీత - ఉపాధ్యాయురాలు
బి.బి. మణి - ఉపాధ్యాయురాలు
టి. కనకదుర్గ - ఉపాధ్యాయురాలు

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రికా రంగానికి తలమానికం, ప్రజా ఆశయాలకు తన వంతు కృషి చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
కె.ఎల్.ఎన్. ప్రసన్న - డ్రైనేజీ శాఖ A.E., బొండాడ సెక్షన్
సోమిశెట్టి జయప్రకాష్ - డ్రైనేజీ శాఖ A.E., భీమవరం

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
దీక్షిత ట్రేడర్స్
డోర్ నెం. 5-235, మెయిన్ రోడ్, సీసలి, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా - సెల్: 990811123
మా వద్ద రొయ్యల మేతలు మరియు అన్నిరకముల మందులు లభించును. రొయ్యలు కొనబడును.

పత్రికా రంగంలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ... ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగా పనిచేస్తున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు శుభాకాంక్షలు
నూకల భోగేంద్రబాబు
సీసలి జనసేన పార్టీ గ్రామఅధ్యక్షులు
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా

పది ఫలితాల్లో మూడు సార్లు నూరుశాతం

మాలవానితిప్ప హైస్కూల్ హెచ్‌ఎం పి.నరసింహారావు

ప్రజాశక్తి - కాళ్ల

ఉప్పుటేరు తీర ప్రాంతంలో మారుమూల గ్రామమైన మాలవానితిప్పలోని హై స్కూలు విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మూడు సార్లు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నరసింహారావు తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. 2024-25 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాల ప్రథమ స్థానంలో 545 మార్కులతో గండికోట జయశ్రీ నిలిచిందన్నారు. 541 మార్కులతో బొడ్డు లిఖిత ద్వితీయ స్థానంలో నిలిచిందని చెప్పారు. హైస్కూలు ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం రూ.5.50 లక్షలతో సాగిరాజు సత్యనారాయణరాజు ఆర్థిక సహకారంతో నిర్మించారన్నారు. పది ఫ్యాన్లు కూడా బహుకరించారన్నారు. మాజీ సర్పంచి మంతెన వెంకట్రాజు ఆర్థిక సహకారంతో రూ.20 వేలు విలువైన సౌండ్ సిస్టం అందించారన్నారు. గ్రామ సర్పంచి సాగిరాజు సుబ్బరాజు, మాజీ సర్పంచి మంతెన వెంకట్రాజు, మంతెన రంగరాజు తమ వంతు సాయంగా సుమారు రూ.ఆరు లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ప్రహరీ గోడలను వివిధ రంగులతో అందంగా తీర్చిదిద్దామన్నారు. నీటి సంఘం అధ్యక్షుడు మంతెన సూర్యనారాయణరాజు రూ.10 వేల ఆర్థిక సాయంతో ప్లాస్టిక్ కుర్చీలు బహుకరించారన్నారు. మాలవానితిప్ప హైస్కూలులో మనబడి మన భవిష్యత్తు ఫేజ్-2 కార్యక్రమంలో పది అంశాలు, ఐదు తరగతి గదులకు రూ.98.59 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతానికి రూ.53.40 లక్షల వ్యయంతో మూడు అదనపు తరగతి గదులు, వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. దాత సాగిరాజు సత్యనారాయణరాజు రూ.5.50 లక్షల ఆర్థిక సహకారంతో నిర్మించిన షెడ్డును డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్‌ఎ రఘురామకృష్ణరాజు ప్రారంభించారన్నారు. కార్పొరేట్‌కు దీటైన విద్యాబోధనతో రేపటి భవితకు భరోసా కల్పించే విధంగా హైస్కూలును తీర్చిదిద్దామన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు గ్రామ సర్పంచి సాగిరాజు సుబ్బరాజు, మాజీ సర్పంచి మంతెన వెంకట్రాజు, పలువురి దాతల కృషి ఉందని తెలిపారు.

'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వేటుకూరి వెంకట సుబ్బరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
కలవపూడి, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
"ప్రతి అక్షరం-ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకుసాగుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
P.V. సత్యనారాయణ
ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
బేసిక్ ప్రైమరి స్కూల్ వడ్డిగూడెం
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
పిట్టా ప్రభుదాస్
ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
బేసిక్ ప్రైమరి స్కూల్ ఆనందపురం
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
ఎన్. ఆనందరావు
ప్రధానోపాధ్యాయులు

బేసిక్ ప్రైమరి స్కూల్ సూర్యారావుపేట
'ప్రజాశక్తి'కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
♦ పిల్లలందరికీ తల్లికి వందనం అందజేత.
♦ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందిస్తున్నాము.
♦ మన బడి-మన భవిష్యత్తు
♦ ప్రభుత్వం ద్వారా అన్ని మౌలిక సదుపాయాల కల్పన.
♦ అబ్దుల్‌కలాం ప్రతిభా పురస్కారం
♦ బాలికా రక్ష
M. శంకరరావు
ప్రధానోపాధ్యాయులు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

రూ.రెండు కోట్లతో పలు అభివృద్ధి పనులు : పెదఅమిరం సర్పంచి డొక్కు సోమేశ్వరరావు

మైక్రో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామ ప్రజల కోసం డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు కృషితో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్ ప్లాంట్ వల్ల గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. పెదఅమిరంలో ప్రస్తుతం రూ.రెండు కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పెదఅమిరం గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రక్షిత మంచినీటి చెరువు వద్ద రూ.ఏడు లక్షల పంచాయతీ నిధులు, రూ.ఎనిమిది లక్షలు రఘురామకృష్ణరాజు విరాళంతో మైక్రో ఫిల్టర్ బెడ్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు ప్రారంభించారన్నారు. యూత్ క్లబ్ రోడ్ షిరిడీ సాయి స్వర్ణ మందిరం దగ్గరలో ఎన్‌టిఆర్ కళావనం రూ.70 లక్షలతో నిర్మించే భవనానికి రఘురామకృష్ణరాజు శంకుస్థాపన చేశారన్నారు. పంచాయతీ నిధులు రూ.30 లక్షలు, ఎంఎల్ఎ విరాళం రూ.40 లక్షలతో ఎన్‌టిఆర్ కళావనం, భవనం నిర్మించనున్నామన్నారు. కోనేరు మంచినీటి చెరువు వద్ద మైక్రో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆర్థిక సాయం రూ.25 లక్షలతో నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామ రెవెన్యూ కార్యాలయం నుంచి కోరా రామ్మూర్తి ఇంటి వరకు రోడ్డుకు ఇరువైపులా ఐదు నుంచి ఆరడుగులు వెడల్పుతో సిమెంట్ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. గ్రామంలో

డొక్కు సోమేశ్వరరావు

సిమెంట్ రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను మరో చోటుకు మార్చడంతో పాటు సుమారు రూ.మూడు లక్షలతో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జువ్వలపాలెం రోడ్డు నుంచి పంచాయతీ కార్యాలయం రోడ్డు ప్రస్తుతం పది అడుగులు ఉందని, మరో పది అడుగులు వెడల్పు చేసేలా సిమెంట్ రోడ్డును రూ.15 లక్షలతో చేపడతామన్నారు. మంచినీటి చెరువు వద్ద ప్రహరీ గోడ నిర్మాణ పనులు పంచాయతీ నిధులు రూ.ఆరు లక్షలతో జరుగుతున్నాయన్నారు. క్రిస్టియన్‌పేటలో సిమెంట్ రోడ్డు విస్తరణ, సిమెంట్ డ్రెయినేజీ పనులను రూ.12 లక్షలతో, నెహ్రూ పేటలో సుమారు రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సుమారు రూ.తొమ్మిది లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి

టిడిపి గ్రామ అధ్యక్షులు వెంకట నాగేశ్వరరావు

వెంకటనాగేశ్వరరావు ఆర్థిక సాయంతో నిర్మించిన కళావేదిక

ప్రజాశక్తి - కాళ్ల

ఒక వైపు టిడిపిలో ఉంటూ.. మరో వైపు రక్ష గ్రామీణాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు.. మండల కేంద్రానికి చెందిన టిడిపి గ్రామాధ్యక్షులు పెంటపాటి వెంకట నాగేశ్వరావు. ఒక రైతు ఆక్వా సాగు చేసుకుంటూ రక్ష గ్రామీణాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామప్రజలకు తన వంతు సహకారం అందిస్తున్నారు. అదేవిధంగా 2003 నుంచి టిడిపిలో ఉంటూ తనకు చేతనైనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పెద్దలను, యువతను కలుపుకుని సేవాభావంతో పనిచేస్తున్నారు. 2014లో టిడిపి గ్రామాధ్యక్షులుగా పని చేశారు. ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు నియామకంతో ప్రస్తుతం టిడిపి గ్రామ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ ఆదేశాలతో కాళ్ల గ్రామంలో శ్రీపాదుక క్షేత్రాన్ని 1992 నిర్వహిస్తున్నారు. ప్రతినెల అనగాష్టమి వ్రతం జరుపుతూ అదే రోజున పలు పారాయణాలు నిర్వహిస్తున్నారు. ప్రతినెల వారంలో ఒకసారి 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పలు ఎస్‌టి ఏరియాలను సందర్శించి నిరుపేదలకు దుస్తులు అందిస్తున్నారు. పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలను అభివృద్ధి పరుస్తున్నారు. కాళ్ల గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవతలు శ్రీమహంకాళమ్మ, శ్రీవెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సభా వేదిక లేక భక్తుల ఇబ్బందులను గుర్తించి పెంటపాటి పుల్లయ్య- సత్యవతిల కుమారుడు పెంటపాటి వెంకట నాగేశ్వరరావు- వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారం రూ.5 లక్షలతో కళావేదికను నిర్మించారు. ఈ కళావేదికను ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు ప్రారంభోత్సవం చేశారు.


వెంకట నాగేశ్వరరావు

సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఇష్టం
పెంటపాటి వెంకట నాగేశ్వరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు, కాళ్ల

పార్టీ బలోపేతానికి కృషితో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. ఎస్‌టిలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తా.

శ్రీనివాసరాజు సేవలు అభినందనీయం

ఏడేళ్లుగా విద్యార్థులకు సామగ్రి పంపిణీ - హెచ్‌ఎం కూనపురాజు రామ్మూర్తి రాజు

విద్యా సామగ్రి అందిస్తున్న దాతలు

ప్రజాశక్తి - కాళ్ల

జన్మభూమిపై మమకారంతో చదువుకున్న పాఠశాలకు సాయం చేయాలనే ఉద్దేశ్యంతో కంతేటి శ్రీనివాసరాజు గత ఏడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు సామాగ్రి అందించడం అభినందనీయమని ప్రాతళ్లమెరక మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూనపురాజు రామ్మూర్తి రాజు అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రాతళ్లమెరక మెయిన్ ప్రాథమిక పాఠశాలలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కంతేటి శ్రీనివాసరాజు, కలిదిండి రామచంద్రరాజుల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు రూ.15 వేల విలువైన విద్యా సామాగ్రి అందించారన్నారు. వర్షాకాలంలో విద్యార్థులకు గొడుగులు కూడా అందజేశారన్నారు. కాన్వెంట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందిస్తున్నామని తెలిపారు.



అభివృద్ధి పథంలో కలవపూడి సొసైటీ

ప్రజాశక్తి - కాళ్ల

కలవపూడి సొసైటీ అభివృద్ధిలో మంతెన వారి కుటుంబం పాత్ర ఎనలేనిది. కలవపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మంతెన చినసరసింహారాజు ఛైర్మన్‌గా, పెన్మెత్స జానకి రామరాజు, వాతాడి రామారావులు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. మంతెన బలరామరాజు 1991 సొసైటీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. మంతెన రామరాజు 2006లో సొసైటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై 2011 వరకు పని చేశారు. ప్రస్తుతం సొసైటీ ఛైర్మన్‌గా ఉన్న మంతెన చినసరసింహారాజు తండ్రి మంతెన సూర్యనారాయణరాజు 2011లో జరిగిన సొసైటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై 2015 వరకు సొసైటీ ఛైర్మన్‌గా పని చేశారు. అదే కుటుంబానికి చెందిన మాజీ ఎంఎల్‌ఎ, ప్రస్తుత ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు 2006-2011 ఒక పర్యాయం, 2015-2019 వరకు మరో పర్యాయం బ్యాంకు ఛైర్మన్‌గా పనిచేశారు.

వీరి హయాంలోలో సొసైటీ అభివృద్ధికి కృషి

ఈ సొసైటీలో 1991 వరకు పంట రుణాలు మాత్రమే ఇచ్చేవారు. 1991 సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన మంతెన బలరామరాజు అప్పటి మంత్రి కనుమూరి బాపిరాజు కృషితో ఎంపెడ ద్వారా దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారు. రెండు పర్యాయాలు ఛైర్మన్‌గా పని చేసిన మంతెన రామరాజు డిపాజిట్ల పెంపుదలకు, సొసైటీలో లాకర్ సదుపాయాల ఏర్పాటుకు, చేపల మేత, వివిధ రకాల రుణాల సంఖ్య పెరుగుదలకు కృషి చేశారు. ఉచిత తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నేటికీ వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నారు.

సొసైటీలకు ఆదర్శం

కలవపూడి సొసైటీ ప్రజలకు చేయూతనిస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ ప్రగతి పథంలో నడుస్తుంది. గత 13 ఏళ్లుగా ప్రజలకు, రైతులకు ఇచ్చిన రుణాలు నూరుశాతం వసూలు చేసి సెంట్రల్ బ్యాంక్ నుంచి జిల్లా ఉత్తమ సహకార సంఘ అవార్డును అందుకుంటూ మిగతా సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఉప్పుటేరు తీరప్రాంతంలో కలవపూడి గ్రామంలో 1956లో కేవలం తొమ్మిది మంది సభ్యులతో ప్రారంభమై నేడు 2418 సభ్యులతో బ్యాంకు ప్రగతి బాటలో పురోగమిస్తూ ప్రజా, రైతు సేవలో తరిస్తోంది. బ్యాంకు వ్యవస్థాపకుల స్ఫూర్తి అడుగడుగునా మూర్తిభావిస్తూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణగా సొసైటీ అధ్యక్షులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. రైతులకు అన్నివిధాలా రుణాలు మంజూరు చేస్తూ వారికి ఆపన్నహస్తం అందించి వారిచే సిరుల పంటలు పండించేందుకు సొసైటీ తోడ్పడుతుంది. సొసైటీ ప్రారంభంలో రూ.15 షేర్ ధనంతో ఏర్పడింది. ప్రస్తుతం రూ.55 లక్షలు చేసే షేర్ ధనం కలిగి ఉంది. ఏడాదికి రూ.ఏడు కోట్ల వ్యాపారం నడుస్తుంది. సభ్యులకు ఇచ్చిన అప్పులు రూ.5.75 కోట్లు, పంట రుణాలు, గోల్డ్ లోన్, చేపల మేత వివిధ రకాల రుణాలు మంజూరు చేస్తూ రైతులకు, ప్రజలకు చేయూతనిస్తూ రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకుంటూ సొసైటీని ముందుకు నడిపిస్తున్నారు.

మంతెన బలరామరాజు

సూర్యనారాయణరాజు

మంతెన రామరాజు

చిన నరసింహారాజు

సత్యనరసింహారాజు

డి-పట్టా భూముల రైతులకు రుణాలు పునద్ధరించాలి

కనుమూరి శ్రీరామవెంకటసత్యనరసింహారాజు, సొసైటీ సెక్రటరీ

సహకార సంఘాలు డి-పట్టా భూముల రైతులకు రుణాలు ఇవ్వడం లేదని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు దృష్టికి తీసుకెళ్లాం. 2023 వరకు సహకార సంఘాలు పట్టా తనఖాతో డి-పట్టా భూముల రైతులకు రుణాలు ఇచ్చేవారు. చట్ట బద్ధమైన నిబంధనల వల్ల సొసైటీలో అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వడం లేదు. వాటిని పునరుద్ధరించాలని కోరాం. రెవెన్యూ, సహకార శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. డి -పట్టా భూములకు రుణాలు ఇచ్చే సమస్య పరిష్కరిస్తే సంఘ సభ్యుల సహకారంతో సంఘంలో ఏడాది కాలంలోనే రూ.పది కోట్లకు టర్నోవర్ నిర్వహిస్తాం.

రైతుల సంక్షేమమే లక్ష్యం..

మంతెన చినసరసింహారాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్

ఈ ప్రాంతంలో ఆక్వా రంగం విస్తరించింది. ఉప్పుటేరు తీర ప్రాంత ప్రజలకు, రైతులకు బ్యాంకు ద్వారా అన్ని రకాల రుణాలు అందిస్తున్నాం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార బ్యాంకు ద్వారా పార్టీలకు అతీతంగా రైతులకు సేవలందిస్తా. సహకార బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తా. రైతులకు అవసరమైన రుణాలు ఎప్పటికప్పుడు అందిస్తూ వారి అభ్యున్నతికి దోహదపడుతున్నాను.

సెంట్రల్ బ్యాంకుకు కట్టేది : రూ.22.99 లక్షలు
సంఘం డిపాజిట్లు : రూ.83 లక్షలు
సంఘం బారోయింగ్ (అప్పులు) : రూ.1.33 కోట్లు
మొత్తం ఆస్తులు : రూ.1,00,62,60
సభ్యుల అప్పులు : రూ.5.75 కోట్లు
గోల్డ్ లోన్ : రూ.25 లక్షలు
ఇతరుల లోన్లు : కోటి రూపాయలు.
రిజర్వులు : రూ.నాలుగు కోట్లు
నెట్ ప్రాఫిట్ (నికరలాభం): రూ.35 లక్షలు

మంతెన కుటుంబం పాత్ర ఎనలేనిది

www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 7 ఆగస్టు 2025
5
ఏలూరు

పారబోలా-9 ఎఐ సంస్థకు నేషనల్ అవార్డులు

మంత్రి పార్థసారధినికి సిఎం చంద్రబాబు అభినందన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ట్రిపుల్ ఐటీలో మంత్రి కొలుసు పార్థసారధి పట్టుదల, సహకారంతో ఏడాది క్రితం స్థాపించిన అమెరికాకు చెందిన పారాబోలా-9 ఎఐ స్టార్టప్ సంస్థకు హ్యాకథాన్ (పోటీ)లో రెండు నేషనల్ అవార్డులు వచ్చాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్ తరపున ఒకటి, సివిల్ సప్లై తరపున మరో అవార్డు లభించిందని మంత్రి కొలుసు పార్థసారధి సిఎం చంద్రబాబుకు తెలియజేయగా ఆయన మంత్రిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో నూజివీడు నియోజకవర్గాన్ని వ్యవసాయ, పారిశ్రామిక, సమాచార సాంకేతిక రంగాల్లో రాష్ట్రంలో ముందు స్థానంలో ఉండేలా చూడాలని, అందుకు తాను పూర్తి సహాయ, సహకారాలను అందిస్తానని సిఎం చంద్రబాబు చెప్పారు.

మార్పులపై ఉత్కంఠ..!

జిల్లాల విభజనలో లోపాలు, సరిహద్దు సమస్యలపై కేబినెట్‌లో చర్చ

నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీకి ఆదేశించినట్లు సమాచారం

న్యూజివీడు, కైకలూరు నియోజకవర్గాలపై ఉత్కంఠ

'పోలవరం ' జిల్లా ఏర్పాటుపై కమిటీ స్పష్టత ఇస్తుందా?

పలు మండలాలకు గాను మార్పులు, చేర్పులపై ఫిర్యాదులు

ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లాల విభజనలో లోపాలు, సరిహద్దు సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించింది. బుధవారం జరిగిన కేబినెట్ బేటీలో దీనిపై ప్రత్యేకంగా చర్చించారు. ఇప్పటికే జిల్లాల విభజన సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించింది. జిల్లాల సమస్యలపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని అందు కోసం ఏర్పాటు చేసిన కమిటీని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఆయా నియోజకవర్గాల ప్రజలు తమ ప్రాంతాలను ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న పరిస్థితి. జిల్లాల విభజన సందర్భంగా అప్పట్లో కైకలూరు నియోజకవర్గ ప్రజలు, నాయకులంతా తమ నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని పట్టుబట్టారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంతాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో కలపాలని ఆందోళనలు సైతం చేశారు. అప్పటి వైసిపి ప్రభుత్వం పార్లమెంట్ స్థానాల ప్రాతిపదికన జిల్లాల విభజనను పూర్తి చేసింది. దీంతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలను ఏలూరు జిల్లాలో కలిపారు. తమకు జిల్లా కేంద్రం ఏలూరు రావడానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని, రవాణా సదుపాయాలు సరిగ్గా లేవని తమ ప్రాంతాలను ఏలూరు జిల్లా నుంచి తప్పించాలని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు సైతం కోరుతూ వస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో నూజివీడులో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని చంద్రబాబు దృష్టికి అక్కడి నాయకులు తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో కలుపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ప్రజలు, నాయకులు అదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. కైకలూరు నియోజవకర్గానికి చెందిన నాయకులు సైతం కృష్ణా జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వడం కొనసాగుతోంది. జిల్లాల విభజన సమస్యలపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడంతో మరోసారి జిల్లాల విభజన అంశం చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో కలిసిన గోపాలపురం నియోజకవర్గంలో ఉన్న ద్వారకాతిరుమల మండలాన్ని అప్పట్లో ప్రజాభిష్టం మేరకు ఏలూరు జిల్లాలో కలిపారు. నిడమర్రు ఉంగుటూరు నియోజకవర్గంలో ఉన్న గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కలిపారు. దీంతో నిడమర్రు మండలాన్ని కూడా పశ్చిమగోదావరి జిల్లాలో కలపాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. ఏలూరు నగర పాలక సంస్థలో ఉన్న గ్రామాలను అర్బన్ మండలాలుగా విభజించారు. మిగిలిన పట్టణ ప్రాంతాల్లోనూ అర్బన్ మండలాల విభజన జరగాల్సి ఉంది. ప్రభుత్వం నియమించిన కమిటీ ఇచ్చే నివే దికపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది.

'పోలవరం' జిల్లా ఏర్పాటు చేస్తారా?

ఏజెన్సీ మండలాలన్నింటినీ కలిపి పోలవరం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏజెన్సీ మండలాలను ప్రత్యేక జిల్లాగా చేస్తే అక్కడి ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి పెరిగే అవకాశం ఉంటుంది. కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల ప్రజలు జిల్లా కేంద్రం ఏలూరుకు రావాలంటే 120 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తోంది. దీంతో జిల్లా కేంద్రానికి ఉదయం బయలుదేరితే తిరిగి వెళ్లేసరికి రాత్రి అవుతోంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ మండలాలను ప్రత్యేక జిల్లాగా చేస్తే కలెక్టర్‌తోపాటు, అధికారులంతా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలోనే పనిచేసే అవకాశం ఉంటుంది. గిరిజనులు తమ సమస్యలను అధికారులకు చెప్పుకునే అవకాశం ఏర్పడుతుంది. దీంతో పాలనలో పారదర్శకత వచ్చే పరిస్థితి కొనసాగుతుంది. పోలవరం జిల్లా ఏర్పాటుపై ఏజెన్సీ ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికకు సమయం నిర్దేశించడంతో ఏజెన్సీ ప్రజలు సైతం పోలవరం ప్రత్యేక జిల్లా కోసం ఎదురుచూస్తున్నారు.

15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏలూరు జిల్లాలో మూడు డిపోల పరిధిలో 315 బస్సులు ప్రయాణికులను చేరవేస్తున్నాయి. సగటున రోజుకు 66 వేల మంది వరకూ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోనూ పరిస్థితి దాదాపు ఇదే విధంగా ఉంది. సూపర్‌లగ్జరీ, డీలక్స్ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు. జిల్లా ప్రజలు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు ప్రయాణించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న బస్సులు సరిపోయే పరిస్థితి లేదు. ఎన్ని బస్సులను పెంచుతారో వంటి వివరాలు తేలాల్సి ఉంది.

స్కూల్ బస్సు బోల్తా

10 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

స్టీరింగ్ రాడ్డు విరిగి అదుపు తప్పిన బస్సు

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ప్రయివేటు స్కూల్‌కి చెందిన బస్సు పంట పొలాల్లో బోల్తా పడిన సంఘటనలో 10 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం మండలంలో వడాలి గ్రామ సమీపంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ముదినేపల్లిలోని ఓ ప్రయివేటు స్కూల్ బస్సు మండలంలోని చిగురుకోట నుంచి విద్యార్థులతో ముదినేపల్లి బయలుదేరింది. వడాలి గ్రామ సమీపానికి వచ్చేసరికి బస్సు స్టీరింగ్ రాడ్డు విరిగిపోవడంతో అదుపుతప్పి బస్సు పంట పొలాల్లో బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 31 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 10 మందికి స్వల్ప గాయాలు కాగా, వీరిలో ఒక విద్యార్థికి బోను ఫ్రాక్చర్ అయ్యింది. గాయపడ్డ విద్యార్థుల్లో ఎనిమిది మందిని గుడివాడలోని ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించి ఎక్స్‌రేలు తీయించారు. మిగిలిన విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. స్వల్ప గాయాలైన వారిలో పల్లవి, అశ్విక, హరికీర్తన, సుమంత్, శ్రీదేవి, చంద్రిక, నిఖిల మిగిలిన విద్యార్థులకు తలపై, మోచేతిపై స్వల్ప గాయాలయ్యాయి. బస్సు బోల్తా పడడం గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే బస్సు అద్దాలను పగలగొట్టి విద్యార్థులందరినీ బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వీరభద్రుడు సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడిన విద్యార్థులను వాహనంలో ముదినేపల్లిలోని ప్రయివేట్ హాస్పిటల్ తరలించి చికిత్స చేయించారు. అనంతరం వారి ఇళ్లకు పంపించి వేశారు. ప్రమాద విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలతో ముదినేపల్లి తరలి వచ్చి హాస్పటల్‌లో గాయాలతో ఉన్న తమ పిల్లలను చూసి కంటతడి పెట్టారు. ఏలూరు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బోల్తా పడిన బస్సును పోలీసులు క్రేన్ సహాయంతో ముదినేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంలో విద్యార్థులంతా స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

వాయు కాలుష్య నియంత్రణకు పటిష్ట ప్రణాళిక

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక అమలు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన కాలుష్య నియంత్రణా మండలి, నగరపాలక సంస్థ, రవాణా, పోలీస్, అటవీ, పరిశ్రమలు తదితర అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిపి) జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర వాసులకు స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణా మండలి దేశంలోని వాయు కాలుష్యం కలిగిన నగరాల్లో కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. నగరంలో వాయు కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టేందుకు ముందస్తుగా రూ.6.77 కోట్లు కేంద్ర పర్యావరణ శాఖ నిధులు మంజూరు చేసిందన్నారు. నగరంలో 2024-2025 పనులను సమీక్షించి త్వరగా పూర్తిచేయాలని నగరపాలక సంస్థ, పోలీస్ శాఖలను కలెక్టర్ ఆదేశించారు. క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద నగరంలో చేపట్టబోయే పనులపై సమీక్షించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమావేశంలో చర్చించారు. వాయు కాలుష్య స్థాయి 20 నుంచి 80 శాతం వరకు తగ్గించి గాలిలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలోని శాంతినగర్, కలెక్టర్ ఆఫీస్, కోర్టు ప్రాంతాల్లో ప్లాంటేషన్, గార్డినింగ్‌పై సోషల్ ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జ్యూట్ మిల్లు నుంచి కృష్ణాకాలువ బండపై పార్క్ అభివృద్ధి, మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. గూడ్స్ షెడ్ వద్ద, ఏలూరు రైల్వే షెడ్ కూడళ్లు, రోడ్డు కూడళ్ల వద్ద, వైట్ వెట్ మ్యాపింగ్ చేయాలన్నారు. నగరంలో పైపులైన్ల ద్వారా వంట గ్యాస్ పంపిణీ గురించి వివరాలు తెలుసుకున్నారు. నగరంలో ఉన్న ప్రయివేట్ బంకులను తనిఖీచేసి పెట్రోల్, డిజిల్ నాణ్యతను పరీక్షించాలని ఆదేశించారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి సూచనల మేరకు ఏలూరు నగరంలో వాయు కాలుష్యం పెరుగడానికి కారణాలు, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రా యూని వర్శిటీ పర్యావరణ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ఎస్.బాల ప్రసాద్ వివరించారు. నగరపాలక సంస్థలో గ్రీన్ వాహనాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బ్యాటరీ వాహనాలను ప్రజలకు అందుబాటులో రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణా మండలి పర్యావరణ ఇంజినీర్ కె.వెంకటేశ్వరరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భానుప్రతాప్, జిల్లా పరిశ్రమల అధికారి సుబ్రహమణ్యేశ్వరరావు జెడ్‌పి సిఇఒ ఎం.శ్రీహరి, సిపిసిబి కన్సాల్టెంట్ కోమలి లతోపాటు రవాణా, పోలీస్, వ్యవసాయ, పౌర సరఫరాలు, అటవీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జెడ్‌పి అధికారుల దొంగాట..!

నిరంకుశంగా ముందుకు సాగుతున్న అధికారుల తీరుపై విమర్శలు

ఉద్యోగ సంఘం భవనం కమర్షియల్‌కు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు

పనులు చేసుకునే విధంగా పరోక్షంగా మద్దతు

జిల్లా కలెక్టర్ వద్దకు చేరిన పంచాయతీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు ప్రజలతో దొంగాట ఆడుతున్న పరిస్థితి నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా ముందకు సాగుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జెడ్‌పి ఆవరణలో నిర్మించిన ఎపి పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం భవనాన్ని కమర్షియల్‌కు ఉపయోగించకూడదన్న నిబంధనలను అమలు పర్చడంలో జెడ్‌పి అధికారులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత ఘోరంగా మారింది. నిబంధనలను తుంగలోతొక్కి కమర్షియల్ వ్యవహారాలు సాగించే విధంగా జెడ్‌పి అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. మీడియాలో సైతం కథనాలు వచ్చాయి. దీంతో సదరు ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు జెడ్‌పి అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జారీ చేసిన ఉత్తర్వులు కాపీని ఉద్యోగ సంఘాల నాయకులకు ఇవ్వకుండా తమ వద్ద దాచిపెట్టుకుని భవనంలో పనులు చేసుకునే విధంగా వీలు కల్పిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రజలకు రద్దు చేస్తున్నట్లు చెప్పి లోలోన అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. భవనంలో పనులు బహిరంగంగానే జరుగుతున్నా జెడ్‌పి అధికారులు లెక్కలేని విధంగా ముందుకు సాగుతున్నారు. ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకోకుండా నిరంకుశ ధోరణి అవలంబిస్తున్నారు. దీంతో ఉద్యోగ సంఘ భవనం వ్యవహారం జిల్లా కలెక్టర్‌కు చేరింది. ఫిర్యాదుదారులు నేరుగా కలెక్టర్‌ను కలిసి వినతి అందజేశారు. కలెక్టర్ వెంటనే జెడ్‌పి అధికారులతో మాట్లాడి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. నిబంధనలను కాలరాసి జెడ్‌పి అధికారులు ఈ విధంగా వ్యవహరించడం వెనుక ఉన్న కారణాలపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అధికారులు నిబంధనలను తుంగలోతొక్కి మొండిగా ముందుకు సాగడం వెనుక బలమైన కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న అనుమానాలు నెలకొన్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తే మరిన్ని విషయాలు వెలుగుచూసే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారులు తమ స్వలాభం కోసం ఈ విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. గత జిల్లా కలెక్టర్లు ఇచ్చిన ఆదేశాలను సైతం పట్టించుకోకుండా ముందుకు సాగుతున్న తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. తాము ఏంచేసినా అడిగేవాడు లేడన్న ధీమా జెడ్‌పి అధికారులకు ఎందుకు వచ్చిందన్న చర్చ జనాల్లో కొనసాగుతోంది. ఒక్క భవనం విషయంలోనే ఈవిధంగా వ్యవహరిస్తున్నారా.. జిల్లా పరిషత్‌లో జరిగే అనేక విషయాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా ముందుకు సాగుతున్నారో తెలియాలంటే విచారణ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు జిల్లా పరిషత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు.

స్మార్ట్ మీటర్లు... ప్రజలు బెంబేలు

విద్యుత్ బిల్లులతో షాక్



PAYMENT RECEIPT

Transaction No :	PYTM25208149455
Consumer No :	1558140123001961
Date :	27-07-2025
Section :	CHINTALAPUDI
ERO :	ERO-JANGAREDDYGUDEM
Received From :	GANDHAMJAGANNADHA...
Bill Amount :	5981
RC Amount :	100
Amount Paid :	6081.00

Contact Info

Call center (toll free) :	1912
AEE/Operation :	9440812747
Dy.EE/Operation :	9440812613
EE/Operation :	9491049797
AAO/ERO :	9491049801

రూ.6081 వచ్చిన జగన్నాథం బిల్లు

ప్రజాశక్తి - చింతలపూడి

అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ప్రజలను బెంబేలేత్తిస్తున్నాయి. బిల్లులు చూసి వినియోగదారులు షాక్ అవుతున్నారు. పాత మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి తమపై భారాలు మోపుతు న్నారని చిరు వ్యాపారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 11,300 మీటర్లు బిగించారు. గతంలో కంటే రెండింతలు అదనపు బాదుడు ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. చిరు వ్యాపారాలపై తీవ్రమైన భారం పడుతుంది. స్మార్ట్ మీటర్లు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు పెనుభారం కానున్నాయి. ఇప్పటికే వ్యాపార, వాణిజ్య సముదాయాలకు స్మార్ట్ మీటర్లు బిగించడంతో వారు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు గృహ వినియోగదారుల వంతు వచ్చింది. రానున్న రోజుల్లో కష్టార్జితం మొత్తం స్మార్ట్ మీటర్ల ద్వారా వచ్చే విద్యుత్ బిల్లులకు సరిపోయే ప్రమాదం ఏర్పడుతుందని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్మార్ట్ మీటర్లు వద్దని ప్రజలు గొంతు ఎత్తుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. స్మార్ట్ మీటర్ ధర రాష్ట్ర ప్రభుత్వం రూ.తొమ్మిది వేలుగా నిర్ణయించింది. ఇది సింగిల్ ఫేజ్ ధర కాగా త్రీ ఫేజ్ మీటర్ ధర రెట్టింపు ఉంటుంది. సుమారుగా రూ.17 వేల వరకు వసూలు చేయనున్నారు. ఈ మొత్తాన్ని వినియోగదారులు భరించాల్సిందే. విని యోగదారులు మీటర్ల ధరను ప్రతి నెలా వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంది. ఇవి కూడా ఆరు నెలలు మాత్రమే పనిచేస్తాయి. ఆ తర్వాత వినియోగదారులు నగదు చెల్లించి కొత్త మీటర్ తీసుకోవాల్సి ఉంది. స్మార్ట్ మీటర్లు బిగించడంపై ప్రభుత్వ పెద్దలు విద్యుత్ శాఖాధికా రులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారని, టార్గెట్లు ఇస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు మండి పడుతున్నారు. ప్రభుత్వ పెద్దల నుంచి ఒత్తిడులు, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో అధికారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.



	Receipt No	Amount(Rs)	Date
20 APR-25	91102504519	4272	20-APR-25
26 FEB-25	90572505302	3408	26-FEB-25
31 DEC-24	93662413103	1645	31-DEC-24
30 NOV-24	93352415693	1682	30-NOV-24
30 OCT-24	93042405273	1593	30-OCT-24
26 SEP-24	92702407436	1865	26-SEP-24
18 AUG-24	92312436458	1855	18-AUG-24

రెట్టింపు వస్తున్న రమేష్‌కు చెందిన బిల్లు

మీటర్ జంప్ అయినా బిల్లు కట్టమంటున్నారు

జగన్నాథం, రేచర్ల

నా షాపునకు స్మార్ట్ మీటర బిగించక ముందు నెలకు రూ.700 లోపు బిల్లు వచ్చేది. స్మార్ట్ మీటర్ బిగించిన తరువాత రూ.6,050 వస్తుంది. విద్యుత్ అధికారులను అడిగితే మీటరు జంప్ అయిందని చెబుతూనే బిల్లు మొత్తం కట్టమంటున్నారు.

స్మార్ట్ మీటర్ బిగించాక రెట్టింపు బిల్లు

రమేష్, చింతలపూడి

నా షాపునకు నెలకు గతంలో రూ.రెండు వేల లోపు కరెంటు బిల్లు వచ్చేది. స్మార్ట్ మీటర్ బిగించాక రూ.3,408 వచ్చింది.

ఆదాయం కరెంటు బిల్లులకే సరిపోతుంది

విశ్వేశ్వరరావు, చింతలపూడి

నా దుకాణానికి కరెంటు బిల్లు అధికంగా వస్తుంది. షాపు ద్వారా వచ్చే లాభం కరెంటు బిల్లులకే సరిపోతుంది.

ఎటువంటి పోరాటానికైనా సిద్ధం

ఆర్‌విఎస్.నారాయణ, సిపిఎం నాయకులు

ఆనాడు అదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన నేటి ప్రభుత్వం వారి బాటలోనే పయనిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వినియోగదారులపై భా రం మోపటానికి, విద్యుత్ సంస్థను ప్రయివేట్ వారికి అప్పగించడానికి కుతంత్రాలు పన్నుతున్నాయి. దీనిపై ఎటువంటి పోరాటానికి అయినా సిద్ధంగా ఉన్నాం.

ప్రజలపై భారాలు సరికాదు

టి.బాబు, సిపిఐ మండలాధ్యక్షులు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నాం. ప్రజలపై భారం మోపటం సరికాదు. వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని నిరసన

డిటికి వినతి అందజేస్తున్న నేతలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం ముదినేపల్లి తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళీరావు మాట్లాడుతూ సక్రమంగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్లు తొలగించి, స్మార్ట్ మీటర్లు బిగించి వాటి భారాన్ని వినియోగదారులపై వేయడం అన్యాయమన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయటం దుర్మార్గమైన చర్య అన్నారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు దాకరపు నాగేశ్వరరావు, వ్యకాస మండల కమిటీ సభ్యులు మట్లపూడి కనకారావు, బోయిన రాంబాబు, సిఐటియు నాయకులు బుస్సా రామ నాగేంద్రరావు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం నిగ్గు తేల్చాలి

ఎంఎల్‌ఎ తన నిజాయతీని నిరూపించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పోలవరం ఎంఎల్ఎ బాలరాజుపై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంలో తన నిజాయితీని నిరూపించుకోవాలని, కూటమి ప్రభుత్వం రూ.వంద కోట్ల అవినీతిని నిగ్గు తేల్చాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కూటమి నాయకుల ఆడియో లీకుల్లో పోలవరం ఎంఎల్ఎ బాలరాజు రూ.వంద కోట్ల అవినీతికి పాల్పడినట్లుగా వచ్చిన ఆరోపణల విషయంలో జిల్లాలో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుందని, ఇందులో నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలవరం ఎంఎల్ఎ తన నిజాయితీని నిరూపించుకోవాలని తెలిపారు. ఈ ఆరోపణలు చేసింది బాలరాజుకు వ్యతిరేకంగా ఉన్న పక్షం కాదని, ప్రత్యర్థి పార్టీ ఈ ఆరోపణలు చేయలేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చింది సాక్షాత్తు బాలరాజుకు మార్గ నిర్దేశం చేసే కరాటం రాంబాబు, కూటమి ప్రభుత్వ ప్రధాన నాయకుడు దేవినేని ఉమాల మధ్య జరిగిన సంభాషణగా తెలుస్తుందని పేర్కొన్నారు. పోలవరం ఎంఎల్ఎ బాలరాజు అవినీతి చేసి ఉండకపోతే గట్టిగా నిలదీయాల్సింది కరాటం రాంబాబును, దేవినేని ఉమాను తప్ప ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ఆరోపణలు చేసిన వారిని వదిలివేసి పత్రికలపై, ప్రతిపక్ష రాజకీయపార్టీలపై, ఆ పార్టీల నాయకులపై విరుచుకు పడడం సరికాదని తెలిపారు. ఇంత చర్చ జరుగుతున్నా రాష్ట్రప్రభుత్వం కిమ్మనకుండా మౌనం వహించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రశ్నించడానికి పార్టీని పెట్టానని చెప్పుకునే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీకి చెందిన ఎంఎల్‌ఎపై అవినీతి ఆరోపణలు వస్తే ఎందుకు స్పందించడంలేదని తెలిపారు. ఒకవేళ గత ప్రభుత్వ ఎంఎల్ఎ అవినీతి చేసి ఉంటే దానిపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత ఎంఎల్ఎ బాలరాజుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడా విచారణ జరపాలని పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న పోలవరం ఎంఎల్ఎ బాలరాజు, అవినీతి ఆరోపణ చేసిన కరాటం రాంబాబు, దేవినేని ఉమాలు ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మౌనం వీడి ఈ ఆరోపణలపై వెంటనే విచారణ జరిపించాలని, ఒకవేళ అవినీతి చేసి ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ సొమ్మును వెనక్కి తీసుకుని నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాలని పేర్కొన్నారు.

ఎర్రకాలువ మిగులు భూముల్లో

పేదలకు సాగు హక్కు కల్పించాలి

దళిత మహిళలపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

వ్యకాస ఆధ్వర్యాన సచివాలయం వద్ద పేదల ధర్నా

సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న పేదలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ ఇరిగేషన్ ప్రాజెక్టు మిగులు భూముల్లో ఎ.పోలవరం, చిన్నవారిగూడెం గ్రామాల పేదలకు సాగుకు అవకాశం కల్పించాలని, పంటలకు రక్షణ కల్పించాలని, పేదలపై దాడులు చేస్తున్న భూస్వాములపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎ.పోలవరం సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షురాలు యాగంటి సీత అధ్యక్షతన పేదలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.జీవరత్నం మాట్లాడుతూ ఎర్ర కాలువ ప్రాజెక్టు ముంపు లేని మిగులు భూముల్లో పేదలు సాగు చేస్తున్నారని, ఓర్వలేక రెండు గ్రామాల భూస్వాములు పంటలు ధ్వంసం చేసి పేదలపై, దళిత మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. పేదల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన కూటమి ప్రభుత్వం, స్థానిక ఎంఎల్‌ఎ, అధికారులు భూస్వాములకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలపై అధికారుల నిర్బంధాన్ని, దాడులను విరమించుకోవాలని చెప్పారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పేదల పక్షాన ఇచ్చిన హైకోర్టు తీర్పును అమలు చేయాలని సూచించారు. గత 2004 సంవత్సరంలో ప్రజలు విజయవాడ హైకోర్టును ఆశ్రయించారన్నారు. పేదలకు సాగుకు అవకాశం ఇవ్వాలని అధికారులకు హైకోర్టు సూచించినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భూస్వాములు దళిత మహిళలపై దాడులు, దుర్భాషలాడుతూ హింసిస్తున్నారని, తక్షణమే రెవెన్యూ అధికారులు, పోలీసులు స్పందించి మహిళలపై, దళితులపై దాడులు చేస్తున్నవారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పేదల హక్కుల కోసం హైకోర్టులో అధికారులపై, భూస్వాములపై కేసులు వేసి న్యాయపోరాటానికి పేదలంతా ఉద్యమిస్తారని చెప్పారు. ఆర్‌డిఒ, ఇరిగేషన్ అధికారులు స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం సచివాలయ రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వెంకటేష్, కలపాల వెంకయ్య, యడ్లపల్లి దుర్గారావు, కె.శేషారావు, ఎర్ర మాల కుమారి, తోనం సోమలమ్మ, రెడ్డి బోయిన సత్యవతి, కె.కృష్ణ, దొమ్మేటి వాణి, ఎస్‌కె.సుభాషిణి, చిన దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవనం మెరుగుకు ఆదికర్మయోగి అభియాన్

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

గిరిజన ప్రాంతాల్లో సమర్థవంతమైన పాలన అందించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఆదికర్మ యోగి అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఆదికర్మ యోగి అభియాన్‌పై నిర్వహించిన జిల్లా అధికారుల ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుటకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో గిరిజన యువతకు అవకాశాలు అందిస్తూ బాధ్యతాయుతమైన పాలనతో గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి, చివరి మైలు వరకూ బలోపేతం చేయాలన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో ఆదికర్మయోగి అభియాన్ అమలు చేయబడుతుందన్నారు. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన మాస్టర్ ట్రైనీలను ఎంపిక శిక్షణ అందించారన్నారు. మాస్టర్ ట్రైనీలు జిల్లాలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం, టి.నర్సాపురం, చింతలపూడి, నూజివీడు, చాట్రాయి 9 మండలాల్లో ఈ నెల 12వ తేదీ నుండి 3 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని గిరిజనులు, సంచారజాతుల వారి అభ్యున్నతికి అన్ని పథకాలు, అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య, ఆరోగ్యం, తాగునీరు, రోడ్లు, గృహాలు, మహిళా శిశుసంక్షేమం, సెల్ టవర్ ఏర్పాటు, తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీటితోపాటు సర్వీసు డెలివరీకి సంబంధించి ఆధార్ లేనివారికి ఆధార్, కులధృవీకరణ పత్రం ఇప్పించడంలో ఏమైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించడం, వైద్యాభ్యున్నతికి శిక్షణ ఏర్పాట్లు, 30 కేజీల బియ్యం అందజేత, ఇతర జీవనోపాధులు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ముదినేపల్లి

వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులుగా చేసిన సేవలు ఎనలేనివని ముదినేపల్లి స్మామ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గురజకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు దంపతులను కూనపరెడ్డి సత్యనారాయణ, గ్రామస్తులు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిలో ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఐటిఐల వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందారన్నారు. సందర్భంగా వెంకటేశ్వరరావు దంపతులను సత్యనారాయణతో పాటు శాయన హరిబాబు, విశ్రాంత విఆర్ఒ, రంగిశెట్టి నరసింహారావు, ఇమ్మడి ఇస్సాకు, శాయన సుధాకర్, పామర్తి వెంకటేశ్వరరావు, శీలం ఆంజనేయులు, ఎం.రామకృష్ణ శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



దంపతులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్

భీమడోలులో 104 సేవల శిబిరం

ప్రజాశక్తి - భీమడోలు

104 సేవల శిబిరం వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని 104 సేవల జిల్లా సమన్వయకర్త డాక్టర్ గంగాభవాని కోరారు. భీమడోలులోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్ కేంద్రంగా 104 సేవల శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శరణ్య ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న సుమారు 75 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచిత మందులను అందించారు. శిబిరాన్ని సందర్శించిన జిల్లా సమన్వయకర్త డాక్టర్ గంగాభవాని రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. శిబిరానికి వచ్చే వారిలో మధుమేహం, రక్తపోటులతో ఇబ్బంది పడేవారు ఎక్కువగా ఉండటంతో వారికి అవసరమైన మందులకు కొరత లేకుండా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏదైనాఅత్యవసర మందుల కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, ఎవరైనా వారు తీసుకున్న మందులు రియాక్షన్ ఇస్తే వాకిటాకీ ప్రత్యేకించిన ఎఇమ్ఓ కిట్‌ను సైతం సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదనరావు, ఎఎన్ఎం నాగమణి, ఎంఎల్‌హెచ్‌పి నాగదుర్గ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రోటరీ క్లబ్ జంగారెడ్డిగూడెం ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు, సెక్రటరీ సంధ్య ప్రవళిక ఆధ్వర్యంలో నరం రేణుక నిర్వహణలో శ్రీ మల్లాది సీతా రామలింగేశ్వర రోటరీ కమ్యూనిటీ హాలులో 80 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు, ప్రొటీన్ పౌడర్, పౌష్టికాహారం పంపిణీ చేశారు. వదాన్య ప్రేమ్‌చంద్, మల్లాది సీత రామారావు, చామర్తి శ్రీరాములు, సింగరెడ్డి హరిబాబు, పెనుమర్తి సురేష్‌బాబు, బూరుగుపల్లి రవీంద్ర, అసిస్టెంట్ గవర్నర్ శర్మ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ నాగసాయి మాధురి, సెక్రటరీలు పద్మ జ్యోతి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శర్మ, చామర్తి శ్రీరాములు, గణిత ఆనంద ప్రసాద్, దాకారపు కృష్ణ, కుబేర చిట్స్ సుబ్బారావు, ఉదా రాంగోపాల్, కొమ్మురి నాగేశ్వరరావు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాంబాబును అభినందిస్తున్న నేతలు

వైసిపి గ్రామ అధ్యక్షునిగా రాంబాబు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

వైసిపి కన సానపల్లి గ్రామ అధ్యక్షులుగా బి.రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు బి.రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.నరసింహారావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇవి.సుబ్బయ్య, జెడ్‌పిటిసి సభ్యులు పి.లేరీలాలు, గొల్లగూడెం ఎంపిటిసి సభ్యులు జి.శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఎ.సంజీవరావు, జి.ఇస్సాక్, జి.శివ పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధిపై 8న సదస్సు

ఏలూరు అర్బన్ : జిల్లా సమగ్ర అభివృద్ధిపై సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల ఎనిమిదో తేదీ శుక్రవారం ఏలూరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య తెలిపారు. స్థానిక స్ఫూర్తి భవనంలో సిపిఐ నాయకులు జిల్లా సదస్సుపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ నూతన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా భాగంగా సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ ఆగస్టు 23 నుంచి 25 వరకు ఒంగోలులో జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సును జరుపుతున్నట్లు కృష్ణచైతన్య తెలిపారు. సిపిఐ నిర్వహిస్తున్న సదస్సు ఆర్‌ఆర్.పేటలో ఉన్న సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ప్రారంభమవుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

వ్యక్తికి రెండు నెలల సివిల్ జైలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఫైనాన్స్ కంపెనీలో వాయిదాల పద్ధతిపై ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయగా, వాయిదాలు చెల్లించకపోవడంతో ఆ వాహనాన్ని ఫైనాన్స్ కంపెనీ ఆక్షన్‌లో అమ్మివేసింది. కంపెనీకి రావాల్సిన మిగిలిన సొమ్మును రాబట్టేందుకు కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఆదేశాలమేరకు ఫైనాన్స్ కంపెనీకి సొమ్మును చెల్లించకపోవడంతో అతనికి రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఏలూరు నగరానికి చెందిన షేక్ ఆరిఫ్ 2021లో శ్రీరామ్ ఫైనాన్స్ ద్వారా ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. దీనికి సంబంధించిన వాయిదాలను సకాలంలో చెల్లించలేదు. దీంతో ఫైనాన్స్ కంపెనీ అతని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వేలంపాటలో అమ్మివేసింది. వేలం ద్వారా పూర్తి సొమ్ము రాకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కంపెనీకి ఆరిఫ్ చెల్లించాల్సిన మిగిలిన సొమ్మును చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాని ఆరిఫ్ ఆ సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యారు. న్యాయమూర్తి పూర్తి విచారణ అనంతరం అతనికి రెండు నెలల సివిల్ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ నిందితుడిని ఫైనాన్స్ కంపెనీ తరపు న్యాయవాది సతీష్ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

హామీల అమలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఎస్‌సి, బిసిలకు 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని కోరుతూ బుట్టాయగూడేనికి చెందిన అంబేద్కర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, అరుంధతి కాలనీ వాసులు ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎస్‌సి, బిసిలకు పెన్షన్ ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు చేయాలని, లేకుంటే ఎస్‌సి, బిసిల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దండపాటి వెంకటేశ్వరరావు, తలారి కొండయ్య, బేతాళ డేవిడ్, జాలపతి శ్రీను, బందేల సుబ్బారావు, బంటుమిల్లి కృపారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని వడాలి సమీపంలో బుధవారం జరిగిన స్కూల్ బస్సు బోల్తా పడిన సంఘటనలో పదిమంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఎస్‌పి కొమ్మి ప్రతాప్‌శివ కిషోర్ ఉత్తర్వుల మేరకు ముదినేపల్లిలోని అన్ని ప్రయివేట్ స్కూల్స్ బస్సులను తనిఖీ చేశారు. కైకలూరు రూరల్ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో ముదినేపల్లి ఎస్ఐ విఎస్.వీరభద్రుడు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, అన్ని స్కూలు బస్సులను, బస్సు డ్రైవర్స్‌ను, బస్సు ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు.

కలిదిండి :ముదినేపల్లి మండలంలో ఓ ప్రయివేట్ పాఠశాల బస్సు స్టీరింగ్ రాడ్ విరిగి బోల్తా పడడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రయివేట్ పాఠశాలల్లోని బస్సులను తనిఖీ చేశారు. క్రాంతి, శశి, కెపిఎస్, వివేకానంద, కెజిఆర్ పాఠశాలలను ఏలూరు మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ స్వామి, కైకలూరు రూరల్ సిఐ రవికుమార్, కలిదిండి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు సందర్శించి బస్సుల ఫిట్‌నెస్ పత్రాలను పరీక్షించారు. పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు చట్టాలపై పూర్తి అవగాహనుండాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

బాలల స్నేహపూర్వక న్యాయ అవగాహనా సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో స్థానిక ఆక్స్‌ఫోర్డ్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ-బాలల స్నేహ పూర్వక న్యాయ సేవలు పథకం 2024"పై బాలలకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశ ఉండే చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకుని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాలలకు అవసరమైన పక్షంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ఇన్‌ఛార్జి ఛైర్మన్ పి.వెంకటేశ్వరరావు, న్యాయవాది పి.రత్నరాజు, ఆక్స్ ఫోర్డ్ ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - ముసునూరు

తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలంటే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు అందించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని గోపవరం, వేల్పుచర్ల శివారు అన్నపనేనివారిగూడెం గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింత సమయంలో పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని అమ్మవారి తోట అంగన్వాడీ సెంటర్‌లో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లిపాల ప్రయోజనాలను వివరించారు. తల్లిపాల వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల వల్ల సులువుగా జీర్ణం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'పేదలకు పెన్నిధి సిఎం సహాయ నిధి'

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

సిఎం సహాయ నిధి నిరుపేదలకు పెన్నిధి వంటిదని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలో అనారోగ్యానికి గురై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న పలువురికి మంజూరైన రూ.10,27,485 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు మండలంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యపరంగా సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టి.నరసాపురం అధ్యక్షులు అడపా నాగరాజు, నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీధర్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - ముసునూరు

మండల కేంద్రమైన ముసునూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ అధ్యక్ష పదవి నియామకానికి త్రి సభ్య కమిటీ ఛైర్మన్‌గా దేవినేని శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను టిడిపి నాయకులు కొండేటి బాబి, తోట శ్రీనివాసరావు, నక్క యోహాన్, తులిమెలి రంగారావు, చీలి అర్లప్ప, చలసాని కుటుంబరావు, శ్రీను, తదితరులు కలిసి అభినందించారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని ఎల్లాపురం, వేల్పుచర్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి అక్కినేని చాముండేశ్వరి మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారా పంట పండిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడి : మండలంలోని ఎర్రగుంటపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎడిఎ వై.సుబ్బారావు మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. చింతలపూడి సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో పురుగు మందులు తాగి పలు మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి తగు జాగ్రత్తలు తీసుకుని సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ మురళి, హెచ్ఒ అఫ్రీన్, రైతులు విహెచ్ఎ, ఎంపిఇఒలు తదితరులు పాల్గొన్నారు.

సందప సృష్టికి ప్రణాళికలు సిద్ధం చేయండి

అధికారులకు జెడ్‌పి సిఇఒ శ్రీహరి ఆదేశం

ప్రజాశక్తి - ఉంగుటూరు

సంపద సృష్టితో పంచాయతీలకు ఆర్థిక వనరులను ఎలా సాధించాలో చేబ్రోలును ఆదర్శంగా తీసుకోవాలని జెడ్‌పి సిఇఒ శ్రీహరి అధికారులకు సూచించారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, డిప్యూటీ ఎంపిడిఒలకు శిక్షణా శిబిరం బుధవారం చేబ్రోలు వనరుల కేంద్రంలో నిర్వహించారు. ఇంటింటా చెత్త సేకరణ, వాటిని విభజించి తడి, పొడి చెత్తతో కంపోస్టు ఎరువులు తయారీ చేసి వాటిని రైతులకు అందిస్తూ మార్కెటింగ్ చేయడం ద్వారా ఆదాయం పెరుగుతుందని వివరించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా జిల్లాకో సందప కేంద్రంగా సుప్రీం లోకల్ శిక్షణా కేంద్రంగా చేబ్రోలును అధికారులు ఎంపిక చేశారు. ఈ క్రమంలో గ్రామాల్లో చెత్తను సేకరించి వాటిద్వారా ఎరువులను తయారు చేసి తక్కువ



మాట్లాడుతున్న ప్రముఖులు

ధరకే విక్రయిస్తూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సర్పంచి రాందే లక్ష్మీసునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ విశేషంగా కృషి చేసి దేశంలో ఉత్తమ పారిశుధ్య నిర్వహణ గ్రామంగా గత నెలలో ఎంపికచేయడం తెలిసిందే. ఈ క్రమంలో చేబ్రోలు తరహాలో ఉమ్మడి జిల్లాలో 27 మండలాల్లో సంపద తయారీ కేంద్రాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా శిక్షణలో వివరించారు. జిల్లా పంచాయతీ అధికారిణి అనూరాధ అధికారులు పాల్గొన్నారు. తొలుత ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలిచ్చారు.

ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి

చింతలపూడి ఎంఎల్‌ఎ రోషన్ కుమార్

రోగులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి అభివృద్ధిలో అందరూ ఏకం కావాలని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ కోరారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ఛైర్మన్ హోదాలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం, భరోసా కలిగేలా సేవలందించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు మరింత కృషి చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమలాకు సూచించారు. అనంతరం వైద్య సేవలు పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన పరికరాలను ప్రభుత్వం నుంచి రప్పించడానికి లేఖ ద్వారా కోరుతామని తెలిపారు. అనంతరం మానవతా కళ్యాణమండపం వద్ద సీసీ రోడ్డు ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో అశ్వరావుపేట రోడ్డులో మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభించారు. పట్టణంలో సూర్య ఫంక్షన్ హాల్ జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. చిన్నవారిగూడెంలో సీసీ రోడ్డు ప్రారంభించారు. ఎ.పోలవరంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించనున్న వాటర్ ట్యాంకుకు భూమి పూజ చేశారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

కృష్ణాజలాల రా వాటర్ పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించిన కో-ఆప్షన్ సభ్యులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

నగర ప్రజలకు తాగునీటినీ అందించే కృష్ణాజలాల రా వాటర్ పంపింగ్ స్టేషన్‌ను, హెడ్ వాటర్ వర్క్సను నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు, మున్సిపల్ ఇంజినీర్ ఇ.సురేంద్రబాబు బుధవారం పరిశీలించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య, నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో ప్రజలకు అందించే తాగునీటి విషయంలో ఎప్పటికప్పుడే తగు చర్యలు తీసుకుంటున్నామని కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు అన్నారు. గ్రీన్ సిటీ సమీపంలో ఉన్న కృష్ణకాలువ నుంచి రా వాటర్ పంపింగ్ చేసే స్టేషన్‌కు మున్సిపల్ ఎంఇ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డిఇ నారాయణరావులతో కలిసి పరిశీలించారు. గ్రీన్ సిటీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి వాటర్ ఓవర్ ఫ్లో అయ్యే పైపులైన్ డ్యామేజ్ అయి వాటర్ ఉధృతంగా లీక్ అవుతుండడంతో ఆ పైపులైన్ మరమ్మతులు తక్షణమే చేయాలని ఆదేశించామన్నారు. మోటార్లు, మెయిన్ వాల్వులు, పైపులైన్లు, తుప్పు పట్టడం గమనించామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడానికి హెడ్ వాటర్ వర్క్సలో ఉన్న 30 ఎంఎల్‌డి ఫిల్టర్ బెడ్‌లో జరుగుతున్న మీడియా పనులు, పోస్ట్ క్లోరినేషన్ కలిపే విధానాన్ని పరిశీలించామన్నారు. అనంతరం పంపులు చెరువులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు చుట్టూ జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ పిలగల పవన్ ఉన్నారు.

చొదిమెళ్లలో మెగా కంటి వైద్య శిబిరం

దెందులూరు :ఏలూరు మండలం చొదిమెళ్ల గ్రామంలో శనివారపుపేట బ్యాంక్ ప్రెసిడెంట్ కోనేరు వంశీకృష్ణ, 27వ డివిజన్ ఇన్‌ఛార్జి ఎడ్లపల్లి శివ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. రవి కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు రవికిరణ్, డాక్టర్ హేమలత, ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కళ్ల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుని భద్రతా చర్యలు పాటించాలన్నారు. శనివారపుపేట సొసైటీ బ్యాంకు ఛైర్మన్ కోనేరు వంశీకృష్ణ మాట్లాడుతూ చొదిమెళ్లలో ప్రజలకు వైద్య సేవలు కాకుండా ఏ అవసరం వచ్చిన అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఎడ్లపల్లి శివ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మందులు అందిస్తున్న ప్రముఖులు

శిబిరంలో ప్రజలకు శుక్ల పరీక్షలు, రెటీనా చికిత్సలు, కంటి సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు అందించారు. దీర్ఘ దృష్టి, హ్రస్వ దృష్టి లోపం ఉన్నవారికి ప్రత్యేకమైన దృష్టి సంబంధిత చికిత్సలు చేశారు. కంటి వ్యాధి సంబంధిత బాధితులకు ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

ఆలయ సొమ్ము స్వాహా చేశారని ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి - పోలవరం

దేవాదాయ శాఖ అనుమతి లేకుండా ఆలయం పేరిట నకిలీ రశీదు పుస్తకాలు ముద్రించి సుమారు రూ.రెండు కోట్ల ఆలయ సొమ్ము స్వాహా చేశారని వచ్చిన ఫిర్యాదులు పోలవరం మండలంలో కలకలం సృష్టించాయి. మండలంలోని గూటాల గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయం ఉంది. ఈ ఆలయానికి కమిటీ కూడా ఉంది. అయితే కమిటీ సభ్యులు నకిలీ రసీదు పుస్తకాలు ముద్రించి వాటి ద్వారా స్వామివారికి చెందాల్సిన రూ.రెండు కోట్ల సొమ్మును స్వాహా చేశారని గూటాలకు చెందిన ఒక వ్యక్తి గత నెల 20వ తేదీన ఫిర్యాదు చేశారు. దీనిపై వివిధ పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో స్పందించిన దేవాదాయశాఖాధికారులు జులై 22వ తేదీన విచారణ నిర్వహించారు. ఫిర్యాదుదారుడు విచారణకు హాజరు కాకపోవడంతో విచారణ వాయిదా పడింది. తాజాగా రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాధరావు, ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ ఫణి ఆధ్వర్యంలో బుధవారం విచారణ జరిపారు. ఈ విచారణలో అధికారులు ఫిర్యాదుదారుడు చవల మహేష్ స్టేట్‌మెంట్ తీసుకున్నారు. విచారణ సమయంలో గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యుల మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా రీజనల్ జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుని స్టేట్‌మెంట్ తీసుకున్నామని చెప్పారు. రెండు కోట్ల మేరకు అవినీతి జరిగిందని చెప్పిన ప్రకారం ఫిర్యాదుదారుడు తగిన రశీదులు చూపలేకపోయారన్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పునర్విచారణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత అవసరం

జీలుగుమిల్లి :సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వి.క్రాంతికుమార్ విద్యార్థులకు సూచించారు. గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో మాదక ద్రవ్యాల నిరోధం, పోక్సో చట్టాలు, సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

నేడు సిఐటియు మండల మహాసభ

ఆగిరిపల్లి : ఆగిరిపల్లిలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు ఆగిరిపల్లి మండల మహాసభ గురువారం నిర్వహించనున్నట్లు సిఐటియు మండల నాయకులు ముత్యాల నరేష్ తెలిపారు. ఈ మహాసభలో మండలంలో ఉన్న పలు కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

PASSPORT MISSING

I, Movva Nagasri Bhavani Sai Aiswarya, D/o Venkata Ramana Murthy, D.No. 12-2-4/4, My Home Sri Sudhindra Apartments, Tanuku, West Godavari District, A.P., I lost my Passport No.S1590906 while traveling from My home to Xerox Center near Venkateswara center, Tanuku. If any one found please call: 9441961023.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, చినపుల్లేరు గ్రామ కాపురస్తులు కోనాల సునీల్ కుమార్, S/o.కోనాల సుందరరావు, అను నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు ది.4-8-2025వ తేదీన నా యొక్క పాస్‌పోర్టు నెం.M4447489 గల పాస్‌పోర్టును జిరాక్స్ తీయించుకొను నిమిత్తము చినపుల్లేరులో గల మా ఇంటి వద్ద నుండి ఉండి సెంటర్‌కు వెళ్ళుచుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కోనాల సునీల్ కుమార్, S/o.సుందరరావు,
చినపుల్లేరు, ఉండి మండలం, ప.గో.జిల్లా.
సెల్: 9951801178

స్థిరాస్తి కొనుగోలు ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు పవర్‌పేట గల సోమంచి వారి వీధి, డోరునెం.22B-14-4 గల డాక్యుమెంట్ నెం.1158/2011 (95.12 చ॥ గజములు) మరియు 1159/2011 (87.36 చ॥ గజములు) మొత్తము 182.710 చ॥గజముల స్థలం ఏలూరు రిజిస్ట్రార్ ఆఫీస్‌లో వుల్లగంటి రమణి కుమారి మరియు వుల్లగంటి సుబ్రమణ్య కుమార్ గార్లు శ్రీ గంటా సత్యనారాయణ మరియు శ్రీ గంటా సుమలత గార్లకు ది.21-02-2011న విక్రయించినారు. సదరు స్థలము మాక్లయింటు అయిన శ్రీ మానేపల్లి హరికృష్ణ గారు కొనుగోలు చేయదలచినారు. కావున పై రెండు డాక్యుమెంట్లు సదరు స్థలముపై ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో మీరు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

ఎన్.రామారావు, న్యాయవాది,
ఏలూరు. సెల్: 9866836367.

మహారాజశ్రీ 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారి కోర్టులో

O.S.No.348/2024

బిట్వీన్ :
కెనరా బ్యాంక్, SME బ్రాంచ్, R.R.పేట, ఏలూరు రిప్రజంటెడ్ బై బ్రాంచి మేనేజర్ ...వాది
మరియు
1.ముంగర అభిషేక్, S/o.వెంకటేశ్వరరావు, 3-23, విద్యా వికాస్ వీధి, సత్రంపాడు, ఏలూరు మండలం.
2.ముంగర దుర్గాప్రసాద్, S/o.నాగేశ్వరరావు, 4-18, విద్యా వికాస్ వీధి, సత్రంపాడు, ఏలూరు మండలం.
...ప్రతివాదులు

పై నెంబరు దాఖలా గ్రంథములోని ప్రతివాదుల వద్ద నుండి రావలసిన ఋణ బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులకు ఏమైన ఆక్షేపణలు ఉన్నఎడల పైకోర్టు వారి ఎదుట ది.**7-8-2025**వ తేదీన ఉదయం 10 గంటల 30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనిచో పైకోర్టు వారి ప్రతివాది పరోక్ష మందు దావాను తీర్మానించెదరు.

తాడినాడ వెంకట విశ్వనాథం
ఏలూరు వాది తరుపు న్యాయవాది,ఏలూరు.
తేది.6-8-2025 సెల్: 9441040029

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం, ప.గో.జిల్లా.

H.M.O.P.14/2025

బిట్వీన్ :
దిడ్ల దుర్గాభవాని ...పిటీషనర్
మరియు
దిడ్ల రమేష్‌బాబు ...రెస్పాండెంట్
సమన్స్ టు :
రెస్పాండెంట్ : దిడ్ల రమేష్ బాబు, S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 38 సం.రం, అగ్రికల్చర్, డో.నెం.1-148, సుబ్బయ్య చెరువు, ములపర్రు గ్రామం, పెనుగొండ మండలం, ప.గో.జిల్లా., ఎ.పి.

మీపై దిడ్ల దుర్గాభవాని అను వారు పై నెంబరు గల H.M.O.P పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు H.M.O.P లో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిసార్లు రిజిష్టర్ పోస్టు ద్వారాను, మరియు శ్రీకోర్టు వారి ద్వారాను నోటీసులు పంపించినప్పటికీ, మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తు నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.02-09-2025 సం॥తేదీన ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని, కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు H.M.O.P విచారించబడి, తీర్మానించబడునని మీకు తెలియజేయుచున్నాము.

బీరా నరసింహమూర్తి
జి.పి.సుదర్శనరావు
పిటీషనర్ తరపున న్యాయవాదులు, పాలకొల్లు.
స్థలం : నరసాపురం సెల్: 9866816923
తేది : 06-08-2025 9985649898

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం

I.A.670/2025, I.A.671/2025
I.A.672/2025

తమ్మా పాపారావు (Died) మరికొందరు ...పిటీషనరు/వాది
మరియు
బందెల అరవ వెంకట సత్యనారాయణ అనే అరవరాజు ...రెస్పాండెంటు/ప్రతివాది

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథములోని వాది అయిన శ్రీ తమ్మా పాపారావు (Died) మరియు తమ్మ కనకమ్మ, W/o.తమ్మా పాపారావు, హిందూ, స్త్రీ, వయస్సు 56 సం॥లు, రామచంద్రపురం, పెంటపాడు (మం), పశ్చిమ గోదావరి జిల్లా మరియు మరికొందరు బందెల అరవ వెంకట సత్యనారాయణ అనే అరవరాజు, S/o.సుబ్బారావు, D.కుముదవల్లి (V), గణపవరం మండలం, ప.గో.జిల్లా అనువారిపై దావా దాఖలు చేయగా వారికి ఎన్నిసార్లు దావా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుటకు ప్రయత్నించు చున్నందున వారికి పేపరు పబ్లికేషను ద్వారా సమన్లు అమలు జరిపించుటకు శ్రీకోర్టు వారు అనుమతి ఇచ్చినందున సదరు దావా గ్రంథము ది.21-08-2025 సం॥ తేదీన వాయిదా ఉన్నందున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేనిఎడల మీ పరోక్షమున పైనెంబరు దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది.
పైకోర్టు వారి ఉత్తర్వులతో

కొండేపాటి వెంకటేశ్వరరావు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 98483 55344

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపాల్ సివిల్(సీనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో

O.S.No.95/2013

Between:-
1. యాళ్ల వెంకట రామ్మోహన రావు& వగైరా ...వాది
మరియు
1. శ్రీ విజ్జు రవికుమార్
7. శ్రీ గద్దె లక్ష్మణ రావు
10. శ్రీ గద్దె శ్రీనివాసరావు & వగైరా ...ప్రతివాదులు
టు.
7. శ్రీ గద్దె లక్షణ రావు, తండ్రి(లేటు)సోమరాజు, వయసు. 85సం॥లు, నివాసం,రెడ్డి గణపవరం గ్రామం, బుట్టాయగూడెం మండలం, ఏలూరు జిల్లా
10. శ్రీ గద్దె శ్రీనివాసరావు, తండ్రి.గద్దె లక్ష్మణ రావు, వయసు.51సం॥లు, నివాసం.రెడ్డి గణపవరం గ్రామం, బుట్టాయగూడెం మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో 7 & 10 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు దావా సమన్లు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్ స్టిట్యూట్ సర్వీస్ ద్వారా దావా సమన్లు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియచేయడమైనది. కావున మీరు **ది.11-08-2025వ** తేది, **ఉ.10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 11-08-2025

ఎన్.సూర్యనారాయణ
కొవ్వూరు. అడ్వకేట్, పాతపేట
తేది.06-08-2025 కొవ్వూరు